http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఆదివారం 30 నవంబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 8 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

### పంచాయతీ ఎన్నికలు

# ముగిసిన తొలివిడత నామినేషన్ల గడువు

- తొలివిడత పంచాయతీ ఎన్నికలకు ముగిసిన నామినేషన్ల గడువు
- నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 3 తుదిగడువు
- డిసెంబర్ 3న పోటీలో ఉన్న తుది అభ్యర్థుల జాబితా వెల్లడి
- మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలు, 37,440 వార్డుల్లో నామినేషన్లు స్వీకరణ
- నేటి నుంచి డిసెంబరు 2 వరకు రెండో విడత ఎన్నికల నామినేషన్లు స్వీకరణ



హైదరాబాద్

పంచాయతీ ఎన్నికలు మొదటి దశకు సంబంధించి నామినేషన్ల గడువు ఇవాళ సాయంత్రం ముగిసింది. మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలు, 37,440 వార్డుల్లో నామినేషన్లు స్వీకరించారు. ఆదివారం నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటు అయిన నామినేషన్ల వివరాలు వెల్లడిస్తారు. సోమవారం అప్పీళ్ల స్వీకరణ, వచ్చే నెల 2న అప్పీళ్ల పరిష్కారం ఉంటుంది. వచ్చే నెల 3న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుంది. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు వెల్లడిస్తారు. డిసెంబర్ 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచి ఎన్నిక ఉంటుందని అధికారులు తెలిపారు. రేపటి నుంచి డిసెంబరు 2 వరకు రెండో విడత ఎన్నికల నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడతలో 193 మండలాల్లోని 4,333 పంచాయతీలు, 38,350 వార్డుల్లో ఎన్నికలు - మిగతా3లో



## రేపటినుంచి ఎలాంటి గందరగోళం ఉండదు

- తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు.. ఇకముందు కూడా ఉండబోవు
- కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నాం
- కానీ ఏ విషయం పైనా చర్చించలేదు
- నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ
- భాజపా–జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోంది
- ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

### అమృత్ పథకం కింద

# వరంగల్‌కు రూ.874 కోట్లు

- హైదరాబాద్ నుంచి వరంగల్‌కు వందే భారత్ రైల్లో ప్రయాణించిన కేంద్రమంత్రి
- వరంగల్ రైల్వే స్టేషన్‌లో చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించిన కిషన్ రెడ్డి
- భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కిషన్ రెడ్డి
- వరంగల్ విమానాశ్రయ పనులు వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు వెల్లడి



వరంగల్

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ నుండి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణించి వరంగల్ చేరుకున్నారు. వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అనంతరం రైల్వే స్టేషన్ క్యాంటీన్‌లో 'చాయ్ పే' చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ నగరంలోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శనివారం వరంగల్‌లో పర్యటించారు. పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. "వరంగల్ విమానాశ్రయం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని నిర్ణయించాం. ఇక్కడి నుంచి ముందుగా ఏటీఆర్ విమానాలు నడపాలని భావిస్తున్నాం. ఆ తర్వాత పౌరుల స్పందన బట్టి మరిన్ని సర్వీసులు నడుపుతాం. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి. అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ. 874 కోట్లు మంజూరయ్యాయి. కాజీపేట రైల్వేస్టేషన్ ఆధునికీకరణ - మిగతా3లో

## ఒక డాక్టర్, మూడు పెళ్లిళ్లు, ఒక ఉగ్రకుట్ర..

### ఢిల్లీ పేలుళ్ల సూత్రధారి షాహీన్ కథ!

- ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల కేసులో మహిళా డాక్టర్ షాహీన్ సయీద్
- రెండు విడాకుల తర్వాత మూడో భర్త ద్వారా ఉగ్రవాదంలోకి
- జైషే మహ్మద్ మహిళా విభాగానికి ఇండియా హెడ్‌గా ఆరోపణలు
- ఆమె ప్రమేయంపై నమ్మలేకపోతున్నామన్న కుటుంబ సభ్యులు







## అది సరికాదు..

### కేంద్రంపై మరోసారి సీఎం స్టాలిన్ ఫైర్

- తమిళనాడు నుంచి కేంద్రానికి ఎక్కువ రెవెన్యూ వెళ్తోంది
- కేంద్రం నుంచి మాత్రం తమిళనాడుకు తక్కువ నిధులొస్తున్నాయి
- రాష్ట్రానికి సంబంధించిన న్యాయమైన డిమాండ్లను కేంద్రం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తుంది



## కేసీఆర్ దీక్ష ఓ చారిత్రక ఘట్టం

- కేసీఆర్ దీక్ష కన్నా ముందు దాదాపు పది సంవత్సరాలపాటు మొండి ధైర్యంతో, గుండె ధైర్యంతో గులాబీ జెండా ఎగరేసిన కేసీఆర్..
- మార్టిన్ లూథర్ కింగ్ మాదిరి 'ఐ హావ్ ఏ డ్రీమ్' అని ముందుకు సాగారు.
- చరిత్రను మలుపు తిప్పిన సమున్నత సందర్భాలలో కేసీఆర్ ఆమరణ దీక్ష ఒకటి
- దీక్షా దివస్‌ను దసరా, దీపావళి తరహాలో జరుపుకోవాలి.. బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపు
- దీక్షా దివాస్ అంటే ఒక సందర్భం.. ఒక సంఘటన కాదు
- 60 సంవత్సరాల తెలంగాణ చరిత్రను తలుచుకొని, తెలంగాణ కోసం మరోసారి పునరంకితం కావాల్సిన రోజు

# ఎనర్జీ స్టోరేజ్‌లో మనం మైనస్

- ఏ రంగం అభివృద్ధి చెందాలన్నా, విద్యుత్ అత్యంత ప్రధానం
- రాష్ట్రానికి వచ్చే పదేళ్ల విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు వేస్తున్నాం
- సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా విద్యుత్ ఉత్పత్తిలో తెలంగాణలో 9 శాతం గ్రోత్ ఉండనున్నది
- ప్రస్తుతం ఉన్న పరిస్థితి ప్రకారం చూస్తే వచ్చే పదేళ్ళ లో 20శాతం మైనస్‌లో ఉంటాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




హైదరాబాద్

ఏ రంగం అభివృద్ధి చెందాలన్నా, విద్యుత్ అత్యంత ప్రధానమని, అందుకే రాష్ట్రానికి వచ్చే పదేళ్ల విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు వేస్తున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తెలంగాణ విద్యుత్ డిమాండ్, భవిషత్తు ప్లణాళికలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హైదరాబాద్‌లో శనివారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా విద్యుత్ ఉత్పత్తిలో తెలంగాణలో 9 శాతం గ్రోత్ ఉండనున్నదని, ప్రస్తుతం ఉన్న పరిస్థితి ప్రకారం చూస్తే వచ్చే పదేళ్ళలో - మిగతా3లో



## శ్రీలంకను ఉక్కిరిబిక్కిరి చేసిన దిత్వా

- 123 మంది దుర్మరణం
- మరో 100 మంది గల్లంతు
- ఆంధ్రప్రదేశ్ దక్షిణ తీరంపై కూడా తుఫాను ప్రభావం చూపనుంది




## వాట్సాప్, టెలిగ్రామ్‌కు కేంద్రం కొత్త రూల్

- వాట్సాప్, టెలిగ్రామ్ వంటి యాప్‌లకు కేంద్రం కొత్త నిబంధనలు
- ఫోన్‌లో యాక్టివ్ సిమ్ కార్డ్ లేకపోతే ఈ సేవలు పనిచేయవు
- ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకే ఈ చర్యలన్న టెలికాం శాఖ
- వెబ్ బ్రౌజర్‌లో ప్రతి 6 గంటలకు ఆటోమేటిక్‌గా లాగౌట్
- నిబంధనల అమలుకు కంపెనీలకు 90 రోజుల గడువు

# వాట్సాప్, టెలిగ్రామ్‌కు కేంద్రం కొత్త రూల్

భారత్‌లో వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్, స్నాప్‌చాట్, షేర్‌చాట్, జియోచాట్, అరట్టై వంటి ప్రముఖ మెసేజింగ్ యాప్‌ల వినియోగంపై కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇకపై ఫోన్‌లో యాక్టివ్ సిమ్ కార్డ్ లేకపోతే ఈ యాప్‌లు పనిచేయకుండా నిబంధనలు తీసుకురావాలని కంపెనీలను ఆదేశించింది. దేశంలో సైబర్ మోసాలను అరికట్టే లక్ష్యంతో తీసుకొచ్చిన "టెలికమ్యూనికేషన్ సైబర్ సెక్యూరిటీ సవరణ నిబంధనలు, 2025"లో భాగంగా ఈ మార్పులు చేశారు. ఈ నిబంధనలను అమలు చేయడానికి యాప్‌లకు 90 రోజుల గడువు విధించారు. కొత్త నిబంధనల ప్రకారం ఈ యాప్‌లు తమ సేవలను వినియోగదారుడి సిమ్ కార్డ్‌తో నిరంతరం అనుసంధానమై ఉండేలా చూసుకోవాలి. అంతేకాకుండా కంప్యూటర్ బ్రౌజర్ల ద్వారా లాగిన్ అయిన వారిని ప్రతి 6 గంటలకు ఒకసారి ఆటోమేటిక్‌గా లాగౌట్ చేయాలని, మళ్లీ క్యూఆర్ కోడ్ ద్వారా ధ్రువీకరించుకున్న తర్వాతే లాగిన్ అవ్వనివ్వాలని టెలికాం శాఖ (డాట్) స్పష్టం చేసింది. దీనివల్ల ప్రతీ సెషన్ యాక్టివ్‌గా ఉన్న సిమ్‌తో ముడిపడి ఉంటుందని, నేరగాళ్లు రిమోట్‌గా యాప్‌లను దుర్వినియోగం చేయడం కష్టమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.




**ఈ నిర్ణయం ఎందుకంటే..?**

ప్రస్తుతం యాప్‌ను ఇన్‌స్టాల్ చేసే సమయంలో ఒక్కసారి మొబైల్ నంబర్‌ను ధ్రువీకరించుకుంటే చాలు. ఆ తర్వాత సిమ్ కార్డ్‌ను తీసేసినా లేదా డీయాక్టివేట్ చేసినా యాప్ పనిచేస్తూనే ఉంటుంది. ఈ లొసుగును అడ్డం పెట్టుకుని సైబర్ నేరగాళ్లు, ముఖ్యంగా విదేశాల్లో ఉన్నవారు మోసాలకు పాల్పడుతున్నారని, వారిని గుర్తించడం కష్టంగా మారుతోందని ప్రభుత్వం చెబుతోంది. సిమ్ బైండింగ్ ద్వారా యూజర్, వారి నంబర్, డివైజ్ మధ్య సంబంధాన్ని గుర్తించడం సులభమవుతుందని సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అభిప్రాయపడినట్టు 'మీడియా నామా' తన కథనంలో పేర్కొంది. ఇప్పటికే బ్యాంకింగ్, యూపీఐ యాప్‌లలో ఇలాంటి భద్రతా ప్రమాణాలు అమలులో ఉన్నాయి. అయితే, ఈ నిబంధనపై నిపుణుల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. దీనివల్ల మోసాలు కొంతమేర తగ్గే అవకాశం ఉందని కొందరు అంటుండగా, నకిలీ లేదా దొంగిలించిన ఐడీలతో నేరగాళ్లు సులభంగా కొత్త సిమ్‌లను పొందగలరని, కాబట్టి దీనివల్ల ప్రయోజనం పరిమితమేనని మరికొందరు సైబర్ నిపుణులు వాదిస్తున్నారు. ఏదేమైనా ఈ కొత్త నిబంధన వల్ల యూజర్లకు కొన్ని ఇబ్బందులు తప్పకపోవచ్చు.

# విజయ్ గూటికి ఎఐడీంకే నేతలు..

**చెన్నై :** మిళనాడు రాజకీయాల్లో సంచలనం చోటుచేసుకుంది. ఏఐఏడీఎంకే సీనియర్ నేత, తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన కేఏ సెంగోట్టయ్యన్ గురువారం నాడు ప్రముఖ నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కజకం(టీవీకే) పార్టీలో చేరారు. 2026 అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది నెలల ముందు సీనియర్ లీడర్ పార్టీలో చేరడం టీవీకేకు పెద్ద బలంగా మారింది. రాజకీయ భీష్ముడికి విజయ్ స్వాగతం సెంగోట్టయ్యన్‌ను టీవీకే ప్రధాన కార్యాలయంలో పార్టీ కండువా కప్పి విజయ్ సాదరంగా ఆహ్వానించారు. 50 ఏళ్ల అనుభవం ఉన్న రాజకీయ దురందురుడు పార్టీలోకి వచ్చినందుకు విజయ్ హర్షం వ్యక్తం చేసారు. ఎంజీఆర్(ఎంజీ రామచంద్రన్)ను నమ్ముకుని 20 ఏళ్ల చిన్న వయస్సులోనే రాజకీయాల్లోకి వచ్చిన సెంగోట్టయ్యన్.. ఎంజీఆర్, జయలలిత వంటి ఇద్దరు గొప్ప నాయకులకు నమ్మకంగా పనిచేశారని విజయ్ కొనియాడారు. సెంగోట్టయ్యన్ రాజకీయ పరిపక్వత, క్షేత్రస్థాయి అనుభవం టీవీకేకు ఎంతగానో దోహదపడుతుందని విజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు. మరిన్ని కనుగొనండి అంతర్జాతీయ వార్తల సేవలు వార్తా విశ్లేషణ సినిమా వార్తల సేవలు తెలుగు వార్తా సేవలు



గిజ్‌బాట్ వార్తల సేవలు పశ్చిమ తమిళనాడులో పట్టు: సెంగోట్టయ్యన్ ఏఐఏడీఎంకే కంచుకోటగా ఉన్న పశ్చిమ తమిళనాడులోని గౌండర్ కమ్యూనిటీకి చెందిన ప్రభావవంతమైన నాయకుడు. ఆయన ఒక అద్భుతమైన ఎన్నికల వ్యూహకర్తగా పేరు పొందారు. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం.. 2026 ఎన్నికలకు ముందు టీవీకే తమ క్షేత్రస్థాయి నిర్మాణాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నందున, సెంగోట్టయ్యన్‌కు కీలకమైన సంస్థాగత బాధ్యత అప్పగించే అవకాశం ఉంది. అంతేకాకుండా టీవీకే అధికారంలోకి వస్తే, పాలనలో కూడా ఆయనకు భాగస్వామ్యం లభిస్తుందని హామీ ఇవ్వబడింది. ఏఐఏడీఎంకే నుంచి బహిష్కరణకు కారణం జయలలిత మరణం తర్వాత వరుసగా మూడు ఎన్నికల ఓటముల నుంచి పార్టీ కోలుకోవాలంటే అన్ని వర్గాలను ఏకం చేయాలని సెంగోట్టయ్యన్ గట్టిగా వాదించారు. ఏఐఏడీఎంకే నుంచి బహిష్కరించబడిన నాయకులు శశికళ, ఓ.పన్నీర్‌సెల్వం (రాఖూ), టి.టి.వి. దినకరన్‌లను తిరిగి పార్టీలోకి తీసుకోవాలని ఆయన పదేపదే ఎడప్పాడి పళనిస్వామిని కోరారు. ఓ.పన్నీర్‌సెల్వం, శశికళలను కలిసిన తర్వాత పళనిస్వామి మొదట సెంగోట్టయ్యన్‌ను పార్టీ పదవుల నుంచి తొలగించి, ఆ తర్వాత బహిష్కరించారు. తన బహిష్కరణను వ్యతిరేకిస్తూ ఈపీఎస్ పార్టీలో నిరంకుశత్వంగా వ్యవహరిస్తున్నారని సెంగోట్టయ్యన్ విమర్శించారు.

# ఒక డాక్టర్, మూడు పెళ్లిళ్లు, ఒక ఉగ్రకుట్ర..
## ఢిల్లీ పేలుళ్ల సూత్రధారి షాహీన్ కథ!

ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట సమీపంలో ఇటీవల జరిగిన పేలుళ్ల కేసులో ప్రధాన నిందితురాలిగా 46 ఏళ్ల మహిళా డాక్టర్ షాహీన్ సయీద్ పేరు బయటకు రావడం సంచలనం సృష్టిస్తోంది. ఒక వైద్యురాలు, రెండు విఫలమైన వివాహాలు, కొత్తగా దొరికిన ప్రేమ.. చివరికి ఆమెను ఉగ్రవాదం వైపు ఎలా నడిపించాయో దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. దర్యాప్తు వర్గాల సమాచారం ప్రకారం ఢిల్లీ పేలుళ్ల కేసులో నిందితుడిగా ఉన్న మరో డాక్టర్ ముజమ్మిల్ షకీల్‌ను షాహీన్ 2023 సెప్టెంబర్‌లో వివాహం చేసుకుంది. ఈ బంధమే ఆమెను ఉగ్రవాద ప్రపంచంలోకి లాగిందని అధికారులు భావిస్తున్నారు. లక్నోలో విద్యావంతుల కుటుంబంలో పుట్టిన షాహీన్, అలహాబాద్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేసి ఫార్మకాలజీలో స్పెషలైజేషన్ చేసింది.

**మొదటి పెళ్లి, విడాకులు.. రెండో వివాహం**

2003లో ఆమె నేత్ర వైద్య నిపుణుడు డాక్టర్ జాఫర్ హయత్‌ను వివాహం చేసుకుంది. వారికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. అయితే, 2012లో వారు విడిపోయారు. "ఆమె చాలా ప్రేమగల వ్యక్తి. తన పిల్లలన్నా, కుటుంబమన్నా



ఎంతో ఇష్టం. అలాంటి వ్యక్తి ఇలాంటి పనుల్లో ఉందని నేను అస్సలు ఊహించలేను" అని ఆమె మాజీ భర్త హయత్ ఎన్డీటీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. విడాకుల తర్వాత ఒంటరితనానికి గురైన షాహీన్, తన ఉద్యోగాన్ని కూడా మానేశారు. ఆ తర్వాత ఘజియాబాద్‌కు చెందిన ఓ వ్యాపారిని రెండో వివాహం చేసుకున్నా అది కూడా ఎక్కువ కాలం నిలవలేదు.

**జూనియర్ డాక్టర్‌తో ప్రేమాయణం.. మూడో పెళ్లి**

ఈ క్రమంలోనే హర్యానాలోని అల్-ఫలాహ్ యూనివర్సిటీలో తన జూనియర్ అయిన కశ్మీరీ డాక్టర్ ముజమ్మిల్ షకీల్ ఆమె జీవితంలోకి ప్రవేశించాడు. వీరి పరిచయం పెళ్లికి దారితీసింది. ఈ సమయంలోనే జైషే మహ్మద్ (%జీవవీ%) మహిళా విభాగం 'జమాత్ ఉల్-మోమినాత్' సభ్యులు ఆమెను సంప్రదించి, ఉగ్రవాద భావజాలం వైపు మళ్లించినట్లు ఏజెన్సీలు గుర్తించాయి. పాకిస్థాన్‌లో మసూద్ అజార్ సోదరి సాదియా అజార్ నేతృత్వంలోని ఈ విభాగానికి ఇండియాలో షాహీన్‌ను హెడ్‌గా నియమించినట్లు ఆరోపణలున్నాయి.

**షాహీన్ ప్రమేయంపై కుటుంబ సభ్యుల విస్మయం**

ఆమె ప్రమేయంపై కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. "నా కుమార్తె ఇలాంటి చర్యలకు పాల్పడిందని నేను నమ్మలేకపోతున్నాను" అని ఆమె తండ్రి సయ్యద్ అహ్మద్ అన్సారీ ఆవేదన వ్యక్తం చేసినట్లు ఐఏఎన్ఎస్ వార్తా సంస్థ పేర్కొంది. ఈ కేసులో షాహీన్, ఆమె భర్త ముజమ్మిల్ షకీల్‌తో పాటు మరో డాక్టర్ అదీల్ అహ్మద్‌ను అధికారులు అరెస్ట్ చేశారు. ఎర్రకోట వద్ద జరిగిన పేలుళ్లలో 15 మంది మృతిచెందిన విషయం తెలిసిందే.

## రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం మరింతగా పెరుగుతుందా?

చట్టసభలు చేసే బిల్లులను ఆమోదించే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్ లకు దువు విధించలేమని ,అది పూర్తిగా రాజ్యాం గవిరుద్ధమని సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పు వల్ల రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం మరింతగా పెరుగుతుందా?లేక రాష్ట్రాలు తమ ఇష్టం వచ్చిన రీతిలో బిల్లులు పాస్ చేయకుండా నియంత్రిస్తుందా అన్నది చర్చనీయాంశమే. ఈ తీర్పుపై వచ్చిన కథనాలన్నిటిని పరిశీలిస్తే ఒక విషయం బోధ పడుతుంది. దేశంలో జరుగుతున్న రాజకీయాలు, గవర్నర్ ల నియామకాల తీరుతెన్నులు మొదలైన వాటి విషయంలో గౌరవ న్యాయ మూర్తులకు కూడా మనసులో ఆవేదన ఉన్నప్పటికీ ,రాజ్యాంగ రీత్యా వారి వారికి గడువు విధించలేమని చెప్పారా అన్న భావన కలుగుతుంది. ముఖ్యంగా కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ప్రభుత్వం విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపే అవకాశం ఎక్కువగా ఉండే అవకాశం కనిపిస్తోంది.బిల్లులపై నిర్ణయం తీసుకోకుండా సుధీర్ఘకాలం గవర్నర్ లు సమయం తీసుకుంటున్నట్లయితే న్యాయ వ్యవస్థ పరిశీలించవచ్చని చెబుతున్నప్పటికీ, అంతిమ అధికారం గవర్నర్ లే అయితే అప్పుడు పెద్దగా ప్రయోజనం ఉంటుందా అన్న సంశయం కలుగుతుంది. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు ఇది ఒక పరీక్షగా కనబడుతోంది. రాష్ట్రపతి పార్లమెంటు, అసెంబ్లీ సభ్యుల ద్వారా ఎన్నికవుతారు.కాని గవర్నర్ లు మాత్రం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ ఇష్టాలకు అనుగుణంగా నియమితులవుతారు. కొన్నిసార్లు రాజ్ భవన్ లు రాజకీయ నేతల పునరావాలస కేంద్రాలు గా మారుతున్నాయన్న విమర్శలు కూడా లేకపోలేదు. అది కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్నా,లేదా బిజెపి కేంద్రంలో ఉన్నా పెద్ద తేడా లేదనే చెప్పాలి. గవర్నర్ లను అడ్డం పెట్టుకుని కేంద్ర ప్రభుత్వాన్ని నడుపుతున్న రాజకీయ పార్టీ విపక్ష రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బంది పెడుతున్నాయన్న విమర్శ ఎప్పటి నుంచో ఉంది. ఈ మద్యకాలంలో

కేరళ ల చట్టసభలు చేసే బిల్లులను ఆమోదించే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్ లకు దువు విధించలేమని ,అది పూర్తిగా రాజ్యాం గవిరుద్ధమని సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పు వల్ల రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం మరింతగా పెరుగుతుందా?లేక రాష్ట్రాలు తమ ఇష్టం వచ్చిన రీతిలో బిల్లులు పాస్ చేయకుండా నియంత్రిస్తుందా అన్నది చర్చనీయాంశమే. ఈ తీర్పుపై వచ్చిన కథనాలన్నిటిని పరిశీలిస్తే ఒక విషయం బోధ పడుతుంది. దేశంలో జరుగుతున్న రాజకీయాలు, గవర్నర్ ల నియామకాల తీరుతెన్నులు మొదలైన వాటి విషయంలో గౌరవ న్యాయ మూర్తులకు కూడా మనసులో ఆవేదన ఉన్నప్పటికీ ,రాజ్యాంగ రీత్యా వారి వారికి గడువు విధించలేమని చెప్పారా అన్న భావన కలుగుతుంది. ముఖ్యంగా కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ప్రభుత్వం విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపే అవకాశం ఎక్కువగా ఉండే అవకాశం కనిపిస్తోంది.బిల్లులపై నిర్ణయం తీసుకోకుండా సుధీర్ఘకాలం గవర్నర్ లు సమయం తీసుకుంటున్నట్లయితే న్యాయ వ్యవస్థ పరిశీలించవచ్చని చెబుతున్నప్పటికీ, అంతిమ అధికారం గవర్నర్ లే అయితే అప్పుడు పెద్దగా ప్రయోజనం ఉంటుందా అన్న సంశయం కలుగుతుంది. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు ఇది ఒక పరీక్షగా కనబడుతోంది. రాష్ట్రపతి పార్లమెంటు, అసెంబ్లీ సభ్యుల ద్వారా ఎన్నికవుతారు.కాని గవర్నర్ లు మాత్రం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ ఇష్టాలకు అనుగుణంగా నియమితులవుతారు. కొన్నిసార్లు రాజ్ భవన్ లు రాజకీయ నేతల పునరావాలస కేంద్రాలు గా మారుతున్నాయన్న విమర్శలు కూడా లేకపోలేదు.అది కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్నా,లేదా బిజెపి కేంద్రంలో ఉన్నా పెద్ద తేడా లేదనే చెప్పాలి. గవర్నర్ లను అడ్డం పెట్టుకుని కేంద్ర ప్రభుత్వాన్ని నడుపుతున్న రాజకీయ పార్టీ విపక్ష రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బంది పెడుతున్నాయన్న విమర్శ ఎప్పటి నుంచో ఉంది.

## రేపటినుంచి ఎలాంటి గందరగోళం ఉండదు



కర్ణాటక సీఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు. అనంతరం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు. కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని.. కానీ ఏ విషయం పైనా చర్చించలేదని తెలిపారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపా-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని సిద్ధరామయ్య దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే ఉమ్మడిగా ఎదుర్కొంటామన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

**కలిసి పనిచేస్తాం: డీకే శివకుమార్**

కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. వారికిచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో కలిసి పని చేస్తానని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని.. హైకమాండ్ ఏం చెప్పినా.. దానిని అందరం అనుసరిస్తామని స్పష్టంచేశారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొంటోందని.. 2028లో రానున్న కర్ణాటక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. నాయకత్వం విషయంలోనూ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని పేర్కొన్నారు. సీఎం సిద్ధరామయ్యతో జరిగిన భేటీలో రాబోయే అసెంబ్లీ సమావేశం సహా పలు విషయాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. ఇంతకాలం పార్టీ పెద్దలు తనను వేచి ఉండాలని సూచించడంతో తాను ఎదురుచూస్తున్నానని.. ఇంకొంతకాలం కూడా వేచి ఉండడానికి సిద్ధమేనని అన్నారు.

**కుర్చీ సమరం వేళ.. సిద్ధూ, డీకే బ్రేక్‌ఫాస్ట్ మీట్..!**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి మార్పు గురించి ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. రెండున్నరేళ్ల తర్వాత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు సీఎం బాధ్యతలు అప్పగించేలా అప్పట్లో ఓ ఒప్పందం కుదిరిందని ప్రచారం జరుగుతోంది. పార్టీ దీనిని పదే పదే ఖండిస్తున్నా.. ఈ అంశం రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. ఈ నేపథ్యంలోనే పార్టీ హైకమాండ్ సూచనల మేరకు సిద్ధూ, డీకే నేడు ఒక్కచోట సమావేశమయ్యారు.

## అది సరికాదు..
## కేంద్రంపై మరోసారి సీఎం స్టాలిన్ ఫైర్



**చెన్నై:** కేంద్రంపై మరోసారి తమిళనాడు సీఎం స్టాలిన్ విరుచుకుపడ్డారు. తమిళనాడును కేంద్రం మోసం చేస్తోందంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. తమిళనాడు నుంచి కేంద్రానికి ఎక్కువ రెవెన్యూ వెళ్తోందని.. కేంద్రం నుంచి మాత్రం తమిళనాడుకు తక్కువ నిధులొస్తున్నాయంటూ కేంద్రాన్ని స్టాలిన్ నిలదీశారు. రాష్ట్రానికి సంబంధించిన న్యాయమైన డిమాండ్లను కేంద్రం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తుందని దుయ్యబట్టారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అని గర్వంగా చెప్పుకుంటూ, తమిళనాడు ప్రజల గొంతును బీజేపీ ప్రభుత్వం విస్మరించడం సరైనదేనా? అంటూ స్టాలిన్ ట్వీట్ చేశారు. తమిళనాడు డిమాండ్లు, అవసరాలను లేఖలు, వ్యక్తిగత పిటిషన్లు, శాసనసభ తీర్మానాల ద్వారా తీసుకొని వాటిని వినకపోవడం న్యాయం కాదు. అత్యధిక పన్ను ఆదాయాన్ని ఉత్పత్తి చేసే రాష్ట్రమైన తమిళనాడును మోసం చేయడాన్ని మనస్సాక్షి ఉన్న ఎవరూ అంగీకరించరు. మేము తలవంచం. నిటారుగా నడుస్తాం. రాబోయే పార్లమెంటరీ సమావేశంలో బీజేపీ ప్రభుత్వం.. తమిళనాడు ప్రజా ప్రతినిధులకు సమాధానం చెప్పాలి" అంటూ స్టాలిన్ డిమాండ్ చేశారు.

## శ్రీలంకను ఉక్కిరిబిక్కిరి చేసిన దిత్వా..



దిత్వా తుఫాను శ్రీలంకను ఉక్కిరిబిక్కిరి చేసింది. తుఫాను కారణంగా భారీ వర్షాలు కురవడం, కొండచరియలు విరిగిపడటం, వరదలు పోటెత్తడం లాంటి ఘటనలతో జనం ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటివరకు 123 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. మరో 100 మంది గల్లంతయ్యారు. శ్రీలంక నుంచి ఉత్తర నైరుతి దిశగా తుఫాను కదులుతోంది. భారత దేశం దక్షిణ అంచుకు సమీపంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ దక్షిణ తీరంపై కూడా తుఫాను ప్రభావం చూపనుంది. ఈ నెల 30 నుంచి డిసెంబర్ 4 వరకు తుఫాను కారణంగా ఏపీ దక్షిణ ప్రాంతంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది. అదేవిధంగా తమిళనాడులో కూడా దిత్వా తుఫాను ప్రభావంతో రాగల 48 గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని, బలమైన గాలులు వీస్తాయని ఐఎండీ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో చెన్నై విమానాశ్రయం అధికారులు ఇప్పటికే షెడ్యూల్ అయి ఉన్న 54 విమానాలను రద్దుచేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు.

# కేసీఆర్ దీక్ష ఓ చారిత్రక ఘట్టం

బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేపట్టిన దీక్ష ఒక చారిత్రక ఘట్టమని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. స్వతంత్ర సంగ్రామ పోరాటంలో సిపాయిల తిరుగుబాటు, జలియన్వాలా బాగ్, ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా వంటి అనేక ముఖ్య ఘట్టాలు ఉన్నాయని.. అదే తీరుగా తెలంగాణ ఆత్మగౌరవ పోరాటంలోనూ అపూర్వమైన ఘట్టాలు ఉన్నాయని కేటీఆర్ తెలిపారు. చరిత్రను మలుపు తిప్పిన సమున్నత సందర్భాలలో కేసీఆర్ ఆమరణ దీక్ష ఒకటి అని నవంబర్ 29, 2009వ సంవత్సరం ఉద్యమ చరిత్రలో ఒక ఉజ్వల దృశ్యంగా నిలిచిపోతుందన్నారు.

'కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో'.. 'కేసీఆర్ శవయాత్రనా.. తెలంగాణ జైత్రయాత్రనా' అంటూ ఆనాడు కేసీఆర్ ఇచ్చిన నినాదం సమరనాదంగా పనిచేసి మొత్తం తెలంగాణ జాతిని ఏకం చేసిందని, 11 రోజుల పోరాటంతో తెలంగాణలో పోరాటం పోటెత్తిందన్నారు. కేసీఆర్ దీక్ష వల్లనే తెలంగాణలోని సబ్బండ వర్గాలు కలిసి వచ్చి తెలంగాణ కావాలని కొట్లాడరని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ దీక్షకు దిగివచ్చి డిసెంబర్ 9 తేదీన తెలంగాణ ఏర్పాటుకు సంబంధించిన ప్రకటన వచ్చిందన్నారు.

కేసీఆర్ దీక్ష కన్నా ముందు దాదాపు పది సంవత్సరాలపాటు మొండి ధైర్యంతో, గుండె ధైర్యంతో గులాబీ జెండా ఎగరేసిన కేసీఆర్.. మార్టిన్ లూథర్ కింగ్ మాదిరి 'ఐ హావ్ ఏ డ్రీమ్' అని ముందుకు సాగారన్నారు. తెలంగాణ కోసం కలకంటూ, తెలంగాణ జాతి కోసం తన పోరాటాన్ని ఇచ్చి సాధించిన మహా నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ తెలిపారు. 1952 నుంచి కేసీఆర్ తెలంగాణ కోసం గులాబీ జెండా ఎత్తే వరకు అన్ని సందర్భాల్లోనూ కాంగ్రెస్ పార్టీతో పాటు సమైక్యవాద శక్తులు ఎక్కడికక్కడ తెలంగాణ ఉద్యమానికి చేసిన ద్రోహాలను, మోసాలను గుర్తుంచుకొని మలిదశ పోరాటంలో ఆ సవాళ్లు అన్నింటిని దాటుకుంటూ ముందుకు సాగిన మహా నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు.

ఉద్యమంలో పట్టువిడుపులతో ముందుకు సాగిన కేసీఆర్ చాణక్యం వల్లనే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని, ఇందులో



భాగంగా ఎన్నో పదవి త్యాగాలు, ఎన్నో రాజీనామాలు చేసిన పార్టీ భారత రాష్ట్ర సమితి అన్నారు. తమ పార్టీ ప్రజా ప్రతినిధులు పదవులకు రాజీనామా చేస్తుంటే.. కాంగ్రెస్ పార్టీ నేతలు పదవుల కోసం బానిస లెక్క పెదవులు మూసుకుని తెలంగాణకు విద్రోహం చేశారని తెలిపారు.

బాలనాగమ్మ బంధనాలు తెంపిన కొడుకు బాలవర్ధి రాజు లెక్క.. తల్లికి జన్మనిచ్చిన తనయుడు కేసీఆర్ అని కీర్తించారు. తెలంగాణ ఉద్యమ కాలంలో తెలంగాణ తల్లిని ఏర్పాటు చేసుకొని ముందుకుపోతే, ఇప్పుడు తెలంగాణ ప్రజల అమ్మను తీసి కాంగ్రెస్ బొమ్మను ఆ పార్టీ నేతలు ప్రతిష్టించారని, తెలంగాణ తల్లి చేతిలో ఉన్న బతుకమ్మను తీసివేశారని తెలిపిన కేటీఆర్, దీక్షా దివస్ సందర్భంగా మరోసారి తెలంగాణ తల్లిని తిరిగి సచివాలయంలో పునః ప్రతిష్ట చేసేందుకు ప్రతిజ్ఞ పూనాలని పిలుపునిచ్చారు.

**దీక్షా దివస్‌ను దసరా, దీపావళి తరహాలో జరుపుకోవాలి..**

దీక్షా దివస్ అంటే ఓ పండుగ, ఓ ప్రతిజ్ఞ అని.. దీక్ష దీవస్ అంటే కేసీఆర్ దీక్ష చేసిన రోజు మాత్రమే కాదని.. ఎప్పటికప్పుడు ఒక దసరా, దీపావళి మాదిరి జరుపుకోవాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. ఆ పండుగలో ఉన్న స్ఫూర్తిని గుర్తు చేసుకోవాలని.. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఆ పండగలు చేసుకున్నట్లుగానే.. దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ సోయికి సాన పెట్టుకోవాలని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని రగిలించుకోవాలని, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేయాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ.. దీక్షా దివాస్ అంటే ఒక సందర్భం.. ఒక సంఘటన కాదని.. 60 సంవత్సరాల తెలంగాణ చరిత్రను తలుచుకొని, తెలంగాణ కోసం మరోసారి పునరంకితం కావాల్సిన రోజు అన్నారు. ఆగస్టు 15 రోజు జాతీయ జెండా ఎగరవేసి తెల్లదొరల దోపిడీని, బ్రిటిష్ వాళ్ల దుర్మార్గాలను గుర్తుచేసుకున్నట్లుగానే.. నవంబర్ 29 దీక్షా దివస్ నాడు, డిసెంబర్ 9 విజయ్ దివస్ నాడు, జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇచ్చిన మాట తప్పి 1,000 మందికి పైగా బిడ్డల చావుకు కారణమైన కాంగ్రెస్ పార్టీని, లేలేత పిల్లల ఉసురు పోసుకున్న కాంగ్రెస్ ద్రోహాన్ని గుర్తుంచుకోవాల్సిన రోజన్నారు. మరోసారి రాణి రుద్రమ, సమ్మక్క సారక్క, కొమురం భీమ్, సర్వాయి పాపన్న, చాకలి ఐలమ్మ వంటి వీరులందరి స్ఫూర్తితో ఈ తెలంగాణకు దక్కిన స్వాతంత్రాన్ని కాపాడుకుంటూ.. ఢిల్లీ సామంత రాజుల నుంచి విముక్తి కల్పించాల్సిన అవసరం మరోసారి ఉందన్నారు. 16 మంది ఎంపీలను జాతీయ పార్టీలకు కట్టబెడితే తెలంగాణ గొంతుక పార్లమెంటులో మూగబోయింది అని ఉద్యమ పార్టీగా, తెలంగాణ కడుపున పుట్టిన పార్టీ, తెలంగాణను కడుపులో పెట్టుకునే పార్టీ భారత రాష్ట్ర సమితి అన్నారు. అలాంటి పార్టీ వల్లనే తెలంగాణకు బలం వస్తుందని, కేసీఆర్ గళంతోనే తెలంగాణ మరోసారి నిలబడుతుంది అన్నారు. కేసీఆర్ మాట, మౌనం రెండు సంచలనమే అని, రెండు సంవత్సరాలుగా తెలంగాణలో కేసీఆర్ మాట లేకుండా రాజకీయం నడవడం లేదని, అంతటి బలమైన ముద్ర కేసీఆర్‌దని అన్నారు. మాయ మాటలతో మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అరాచకాలను, అవినీతిని ఎప్పటికప్పుడు ఎత్తి చూపుతూ తెలంగాణను కాపాడుకుందామని బీఆర్ఎస్ నేతలకు పిలుపునిచ్చారు.

# దశ దిశ మార్చిన దీక్షా దివస్..

**తెలంగాణ ఉద్యమం నాటి జ్ఞాపకాలు..**
**ఘనంగా దీక్ష దివాస్ కార్యక్రమం**
**పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు వ్యాల్ల హరిష్ రెడ్డి.**

**గోదావరిఖని:** ఈరోజు ప్రధాన చౌరస్తాలో నవంబర్ 29 దీక్ష దివాస్ కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ నాయకులు వ్యాల్ల హరిష్ రెడ్డి వారి చేతుల మీదుగా తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలతో ఘన నివాళి అర్పించడం జరిగింది. అనంతరం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. అనంతరం వ్యాల్ల హరిష్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమచరిత వేల పుటల బృహత్ గ్రంథం. ఉద్యమ పథంలో కీలక పరిణామాలు, మరుపురాని సందర్భాలు కోకొల్లలు. కానీ రాష్ట్రసాధన ఉద్యమాన్ని మలుపుతిప్పి, గెలుపు వైపు నడిపించిన అరుదైన ఘట్టం.. దీక్షా దివస్! అది కేసీఆర్ సంకల్ప బలానికి, దీక్షాదక్షతకు సాక్ష్యం! అది అరవై ఏండ్ల పోరాటానికి క్లైమాక్స్ ఎపిసోడ్ ఆ 11 రోజులు.. తెలంగాణ నలుదిశలను ఏకం చేసింది. 'ప్రత్యేక రాష్ట్రం వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో!' 'కేసీఆర్ శవయాత్రో.. తెలంగాణ జైత్రయాత్రో!' అని గర్జించేంత ధైర్యం, తన ఉద్యమంపై నమ్మకం ఏ నాయకుడికి ఉంటుంది? ఒక్క కేసీఆర్‌కు తప్ప. అందుకే రాష్ట్ర సాధన కోసం రణగర్జన చేసి కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష. గల్లీ గల్లీనీ కదలించింది. ఢిల్లీని వణికించింది! 2009 నవంబర్ 29... వలస పాలనపై అంతిమ సమరానికి సన్నద్ధమైన తెలంగాణం..పోరు గడ్డపై నిలబడి తెలంగాణ తరఫున కేసీఆర్ చేసిన ఆమ 'రణం'..ఒక్క పిలుపుతో కేసీఆర్ వెంట నడిచిన తెలంగాణ జన సైన్యం..ముక్కోటి తెలంగాణ బిడ్డల ఆకాంక్షలే ఆయన కవచం... పోరు భూమిలో మరణానికి ఎదురు వెళ్లిన కేసీఆర్




మొండి ధైర్యం....అకుంఠిత దీక్షను చూసి ఆసేతుహిమాచలం ఆశ్చర్య పోయిన వైనం....తెలంగాణ ప్రకటన రూపంలో కేసీఆర్ సాధించిన అద్భుత విజయం....తెలంగాణ స్వ రాష్ట్ర పోరాటానికి సగర్వంగా జై కొడుతూ..కేసీఆర్ అద్భుత పోరాటాన్ని స్మరించుకుంటూ....దీక్షా దివస్‌ను జరుపుకుందాం..అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ కార్పొరేటర్ ఐత శివ కుమార్,రమణ రెడ్డి,రవి నాయక్, బక్కి కిషన్, మెరుగు చంద్రమొగిలి,జాహిద్ పాషా,కృష్ణ స్వామి, అనుముల కళావతి, పరుశ స్వాతి,రామస్వామి, అల్లి గణేష్, బోట్ల పోషం,బూరుగు వంశీక్రిష్ణ,అత్తరుదిన్, బోట్ల పోషం,ఉదయ్, శ్రీనివాస్ రావు,సిగిరి రాము,నడిపల్లి సాయి,షరీఫ్,తిరుమల్,గొర్రె శంకర్, గొర్రె నర్సింగ్,కొండ సురేష్,అనిల్,పోయిల రవి,శ్యామ్, ప్రవీణ్, యుగేందర్, తదితరులు పాల్గొన్నారు.

# చివరి దశకు నక్సల్స్ ఉద్యమం

**హైదరాబాద్ :** అన్నలు.. అలియాస్.. నక్సలైట్లు.. అలియాస్ మావోయిస్టులు.. పేరు ఏదైనా.. పిలిచేది ఎలా అయినా.. వారి పంథా మాత్రం ఒక్కటే. పాలకుల వ్యతిరేక ఉద్యమం.. రాజ్యాంగ వ్యతిరేక ఉద్యమం. దళిత, బహుజన, పీడిత వర్గాల కోసమే పోరాడుతాన్నామంటున్న మావోయిస్టులు.. దళితుడు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తున్నారు. దాదాపు ఐదు దశాబ్దాలు దేశంలో అజ్ఞాతంలో ఉంటూ ప్రభుత్వాలకు సమాంతర పాలన సాగించే ప్రయత్నం చేశారు. అడ్డు చెప్పిన వారిని అంతం చేశారు. పేదల పక్షాన నిలిచినా.. ఇన్‌ఫార్మర్ల పేరుతో పేద గిరిజనులను చంపేశారు. పోలీసులను పొట్టన పెట్టుకున్నారు. మన శత్రు దేశాలతో చేతులు కలిపి ఆయుధాలు పొందుతున్నారు. అయితే ఇప్పుడు పెరిగిన సాంకేతికత మావోయిస్టుడ మనుగడను ప్రశ్నార్థకం చేస్తోంది. రాజ్యాంగేతర శక్తుల ఏరివేతే లక్ష్యంగా కేంద్రం ఆపరేషన్ కగార్ చేపట్టింది. 2026 మార్చి నాటికి మావోయిస్టు రహిత దేశంగా ఈ ఆపరేషన్ కొనసాగిస్తోంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా వందల మంది మావోయిస్టులు హతమయ్యారు. వందల మంది భయంతో లొంగుబాట పడుతున్నారు.ఇన్నాళ్లూ ఎర్రజెండాయే మా ఊపిరి అని ఉద్యమం సాగించిన మావోయిస్టులు ఆపరేషన్ కగార్ దెబ్బకు తెల్ల జెండా పట్టుకుని శాంతి మంత్రం జపిస్తున్నారు. తాజాగా



మావోయిస్టు కీలక నేత అనంతర్ పేరుతో ఒక ప్రకటన వచ్చింది. 2026 జనవరి 1 నుంచి ఆయుధాలను వదిలించి సాయుధ పోరాటాన్ని పూర్తిగా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు. ప్రతీ మావోయిస్టు ఒకేసారి లొంగిపోయే ఈ నిర్ణయం, గతంలో మల్లోజుల, ఆశన్న వంటి అగ్రనేతల లొంగుబాటు, హిడ్మా ఎన్‌కౌంటర్లతో పార్టీ బలహీనమయ్యింది అనే వాస్తవాలను ప్రతిబింబిస్తోంది.ఒకప్పుడు మావోయిస్టులకు ప్రజలు అండగా నిలిచేవారు. కానీ ఇప్పుడు మద్దతు దాదాపుగా లేదు. ఇక వరుస ఎన్‌కౌంటర్లతో పార్టీ బలహీనపడింది. సిద్ధాంతాలు కనుమరుగయ్యాయి. కేంద్రం కూడా లొంగిపోవాలని పదే పదే పిలుపునిస్తోంది. మావోయిస్టు ఉద్యమ నాయకుల అనుమతితో పునరావాసం, సమాజం లోతో కలసే దిశలోకి అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.ఈ నిర్ణయం భారతీయ దేశంలో దీర్ఘకాలంగా కొనసాగిన మావోయిస్టు యుద్ధానికి ఒక మలుపుగా భావించవచ్చు. ప్రాంతీయ రాజకీయాలు, సైనిక చర్యల మధ్య పాదదండనలు, ఆర్థిక, సామాజిక ఒత్తిళ్ల కారణంగా ఈ ఉద్యమం స్వచ్ఛం దంగా తేలికపడి ఉండవచ్చు. జనజీవనంలో మిళితమవుతూ సామాజిక సహకారంతో మావోయిస్టుల అంతరిక్షంలో సమాధి వస్తుందని దీన్ని విశ్లేషకులు భావిస్తున్నారు.మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం లొంగిపోయేవారి పునరాలోచనలు, పునరావాసంపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని మావోయిస్టులు సూచించారు. ఇది సుస్థిర శాంతి ఏర్పడటానికి ప్రాధాన్యత కలిగిన అంశం. మొత్తంగా చాలా ఆపరేషన్లు, అగ్రనేతుల వదిలిపోవడం

## ఎనర్జీ స్టోరేజ్‌లో మనం మైనస్

-మొదటిపేజీ తరువాయి

20శాతం మైనస్‌లో ఉంటామన్నారు. అందుకే విద్యుత్ సమస్యలను తగ్గించడానికి గ్రీన్ ఎనర్జి ఉత్పత్తి చేయాలని భట్టి పేర్కొన్నారు. ప్రపంచం అంతటా విద్యుత్ కష్టాలు ఉన్నాయని, అందుకే గ్లోబల్ అంతా గ్రీన్ ఎనర్జి వైపు వెళ్తోందన్నారు. ప్రస్తుతం సోలార్‌లో మైనస్ 780 మెగావాట్స్ లో ఉన్నామన్నారు. ఎనర్జీ స్టోరేజ్‌లో మైనస్ 4వేల మెగావాట్స్ లో ఉన్నామని, ఎనర్జీ స్టోరేజ్‌పై గతంలో ఎక్కడా ప్లానింగ్ లేదన్నారు. థర్మల్, విండ్ విషయంలో 2028 వరకు తెలంగాణ రాష్ట్రం పరవాలేదన్నారు. ఎనర్జీ స్టోరేజ్ విషయంలో ప్లాన్ చెయ్యకపోతే మనం మైనస్ 8500 మెగావాట్స్ లో ఉంటామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గ్రిడ్ కెపాసిటీ అనేది రాష్ట్రానికి గుండెకాయ లాంటిదని, గ్రిడ్ ఫెయిల్యూర్ అయితే రాష్ట్రంలో చీకటి తప్పదని భట్టి పేర్కొన్నారు. గ్రిడ్ ఫెయిల్యూర్ అయితే పెట్టుబడులు పెట్టేవాళ్ళు పెట్టరని అన్నారు. సోలార్ పవర్ అనేది వాతావరణం పై ఆధారపడుతుందని, థర్మల్ పవర్ అనేది రాష్ట్రానికి చాలా ముఖ్యమన్నారు. కొందరు తెలియని వాళ్ళు సోలార్ ఉండగా, థర్మల్ ఎందుకు అని అంటారని భట్టి పేర్కొన్నారు. విద్యుత్ విషయంలో ఇప్పుడే ప్రణాళికలు మొదలు పెట్టకపోతే, వచ్చే పదేళ్లలో పది వేల మెగావాట్స్ థర్మల్ అందుబాటులోకి రాదన్నారు. విద్యుత్ విషయంలో రాజకీయ విమర్శలు చేయడం కరెక్ట్ కాదని, తాము రాష్ట్ర అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం సంకుచిత మనస్తత్వంతో ఆలోచించదన్నారు.

## అమృత్ పథకం కింద వరంగల్‌కు రూ.874 కోట్లు

-మొదటిపేజీ తరువాయి

పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పాం. హృదయ్ పథకం కింద పురాతన ఆలయాల పునరుద్ధరణకు కేంద్రం నిధులు ఇచ్చింది. రామప్ప ఆలయం అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోంది" అని కిషన్‌రెడ్డి వివరించారు. నగరంలో పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. వరంగల్ విమానాశ్రయ పనులను వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. ఇక్కడి నుండి తొలుత ఏటీఆర్ విమానాలు నడపాలని భావిస్తున్నామని, తర్వాత స్పందనను బట్టి మరిన్ని సర్వీసులు నడుపుతామని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని కేంద్ర మంత్రి అన్నారు. అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరైనట్లు ఆయన వెల్లడించారు. కాజీపేట రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పామని అన్నారు. హృదయ్ పథకం కింద పురాతన ఆలయాల పునరద్ధరణకు కేంద్రం నిధులు ఇచ్చిందని, ఇందులో భాగంగా రామప్ప ఆలయ అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోందని ఆయన అన్నారు.

## ఐ-బొమ్మ, బప్పం పేర్లు ఎందుకు పెట్టాడో చెప్పిన ఐబొమ్మ రవి!

పైరసీ వెబ్‌సైట్లు 'ఐబొమ్మ', 'బప్పం'ల పేర్లు ఎందుకు పెట్టారనే విషయాన్ని ఐ-బొమ్మ రవి విచారణలో వెల్లడించాడు. ఐ-బొమ్మ రవిని అరెస్టు చేసిన పోలీసులు మొదట ఐదు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించారు. ఈ కేసులో మరిన్ని విషయాలు తెలుసుకోవడానికి అతడిని మరోసారి కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరగా, నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానం అంగీకరించింది. అతడి రెండో విడత కస్టడీ నేటితో ముగిసింది. పోలీసుల విచారణలో అతడు పలు ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. ఐ-బొమ్మ పూర్తి పేరు ఇంటర్నెట్ బొమ్మ అని తెలిపాడు. విశాఖలో సినిమాను బొమ్మ అని పిలిచేవారని అందుకే ఆ పేరు పెట్టినట్లు చెప్పాడు. మరో పైరసీ వెబ్‌సైట్‌కు బలపం అని పేరు పెట్టాలనుకున్నప్పటికీ, డొమైన్‌లో సాంకేతిక సమస్య కారణంగా 'ఎల్' అక్షరాన్ని తొలగించి 'బప్పం'గా మార్చినట్లు వెల్లడించాడు. ఐ-బొమ్మ రవి రెండో విడత కస్టడీ ఈరోజుతో ముగిసింది. ఇందులో భాగంగా పోలీసులు అతడిని మూడు రోజుల పాటు ప్రశ్నించి, కీలక విషయాలను రాబట్టారు. పైరసీకి సంబంధించిన అడ్వాన్స్‌డ్ సాంకేతికత గురించి పోలీసులకు రవి వివరించాడు. తాను అప్‌లోడ్ చేసిన సినిమాలు టెలిగ్రామ్ నుండి తీసుకున్నవేనని చెప్పాడు. కస్టడీ ముగియడంతో పోలీసులు అతడిని కోర్టులో హాజరుపరిచారు.

## పంచాయతీ ఎన్నికలు ముగిసిన తొలివిడత నామినేషన్ల గడువు

-మొదటిపేజీ తరువాయి

జరగనున్నాయి.

**పోలింగ్ రోజే ఓట్ల లెక్కింపు**

పంచాయతీ ఎన్నికలు 3 విడతల్లో డిసెంబరు 11, 14, 17 తేదీల్లో నిర్వహించేందుకు తెలంగాణ ఎన్నికల సంఘం ఈ నెల 25న షెడ్యూలు విడుదల చేసింది. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్, అదే రోజు 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడితో పాటు ఉప సర్పంచి ఎన్నికను సైతం నిర్వహిస్తారు.

**292 వార్డులకు, 32 పంచాయతీలకు ఎన్నికలు లేవు**

న్యాయస్థానాలు వివిధ కేసుల్లో జారీ చేసిన స్టే ఆర్డర్లతో 32 గ్రామపంచాయతీలు, 292 వార్డుల్లో ఎన్నికల నిర్వహణను రాష్ట్ర ఎన్నికల సంఘం నిలిపివేసింది. ములుగు జిల్లా మంగపేట మండలంలోని 25, కరీంనగర్ జిల్లా వి.సైదాపూర్ మండలంలోని 2, ఖమ్మం జిల్లా ఎన్కూరు మండలంలోని 4 గ్రామ పంచాయతీలను, పెనుబల్లి మండలం లోని ఒక గ్రామ పంచాయతీని ఎన్నికల నోటిఫికేషన్ నుంచి మినహాయించింది.

**ఎన్నికల సంఘానికి ఆదేశాలు**

తెలంగాణ రాష్ట్రంలో 2019 జనవరిలో పంచాయతీ ఎన్నికలను నిర్వహించారు. వాటికి 2024 సంవత్సరం జనవరిలో పదవీ కాలం పూర్తి అయింది. ఫిబ్రవరి నుంచి ప్రత్యేకాధికారులకు పాలనా బాధ్యతలు అప్పగించారు. బీసీలకు రిజర్వేషన్లను 42 % పెంపుదలతో సెప్టెంబరు 29న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. అక్టోబరు 9న తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులతో ఎన్నికలు నిలిచిపోయాయి. తదుపరి సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఎస్టీ, ఎస్సీ, బీసీలకు 50 % రిజర్వేషన్ల పరిమితి మేరకే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి ఈ మేరకు ఎన్నికల సంఘానికి ఆదేశాలు ఇచ్చింది. దాంతో తెలంగాణ ఎన్నికల సంఘం ఎన్నికలకు సమాయత్తం అయింది.

**ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు చేసే అవకాశం**

గ్రామ పంచాయతీల ఎన్నికలను పురస్కరించుకొని ఫిర్యాదులను, అర్జీలను స్వీకరించేందుకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. గ్రీవెన్స్ మాడ్యూల్ పేరిట ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు చేయవచ్చని తెలిపింది. ఫిర్యాదుల స్వీకరణకు 92400 21456 ఫోన్ నంబర్ నిరంతరం పని చేస్తుందని వెల్లడించింది.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వనపర్తి జిల్లా బి ఆర్ ఎస్ యు నాయకులు విద్యార్థులు.


**వనపర్తి :** దీక్షా దివాస్ నవంబర్ 29 సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ వ్యవసాయ శాఖ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో :ఖీూం వనపర్తి జిల్లా అధ్యక్షులు హేమంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, విద్యార్థి నాయకులచే కేసీఆర్ గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా :ఖీూం జిల్లా అధ్యక్షుడు హేమంత్ ముదిరాజ్ మాట్లాడుతూ 16 ఏళ్ల క్రితం కేసీఆర్ మలిదశ ఉద్యమాన్ని ఉదృతం చేసి దీక్ష పూనిన రోజుకు గుర్తుగా ఈ దీక్షా దివాస్ ను ప్రతి ఏటా నవంబర్ 29 తారీకు రోజున నిర్వహించడం జరుగుతుంది అని, అలాగే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేసీఆర్ నాయకత్వంలో పని చేస్తామని తెలిపారుఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి :ఖీూం రాష్ట్ర కార్యదర్శి అవిశెట్టి భాగ్యరాజ్ మాట్లాడుతూ కేసీఆర్ పదహారేళ్ల కిందట ఇదే రోజు దీక్ష పూని, యావత్ తెలంగాణ లోకాన్ని జాగృతం చేసి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ ప్రత్యేక రాష్టం ను సాధించారనీ తెలిపారు.వనపర్తి బిఆర్ఎస్ సోషల్ మీడియా సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావుపల్లె సునీల్ వాల్మీకి మాట్లాడుతూ.నవంబర్ 29 దీక్ష దివస్ సందర్భంగా 2009 లో అప్పటి సమైక్య పాలనలో కుట్రలను కుతంత్రాలను తలపెట్టిన వాటిని డీకొట్టి కెసిఆర్ 11రోజుల దీక్ష ఫలితం తెలంగాణ రాష్ట్రం. కావున ఎంతోమంది ఉద్యమకారులు అమరవీరులకు స్ఫూర్తిదయాకం కెసిఆర్ తలపెట్టిన దీక్ష, అలాగే కెసిఆర్ పది ఏండ్ల పాలనలో జరిగిన అభివృద్ధి పనులే మన అందరికి ఆదర్శం అని చెప్పడం జరిగింది.

## సంపాదకీయం

# ఎస్ఐఆర్‌పై నిరాసనలు

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న విధానాలపై తీవ్ర అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయి. ఈమేరకు దాఖలైన పిటిషన్లపై రెండు రోజులపాటు సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ నిర్వహించి తదుపరి విచారణ డిసెంబర్ 2కు వాయిదా వేసింది. బీహార్ రాష్ట్రంలో ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత ఇప్పుడు 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సవరణ నిర్వహిస్తున్నారు. ఎన్నికల నిర్వహణ పేరుతో చట్టసభల విధులను ఎన్నికల కమిషన్ తనకు తాను చేపట్టినట్టుగా ఈ కసరత్తు సాగుతోందని, రాజ్యాంగ పరిమితులను దాటి నిర్హేతుకమైన నిబంధనలతో పౌరులపై తీవ్ర భారాన్ని ఎన్నికల కమిషన్ మోపుతోందన్న అభ్యంతరాలు తలెత్తుతున్నాయి. ఓటర్ల అర్హతను నిర్ణయించడానికి 11 పత్రాలు సమర్పించాలని ఎన్నికల కమిషన్ నిబంధన విధించింది. ఏ చట్ట ప్రకారం ఆ నిబంధన విధించారని పిటిషనర్లు నిలదీస్తున్నారు. అటువంటి చట్టాన్ని పార్లమెంట్, లేదా అసెంబ్లీలు మాత్రమే చేయాలని, వాటికి అతీతంగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందని విమర్శిస్తున్నారు. ఈ ప్రక్రియ ఫోటో ధ్రువీకరణ కోసం కాకుండా పౌరసత్వ తనిఖీ కోసం చేపట్టినట్టు కనిపిస్తోందని ఆక్షేపిస్తున్నారు. బూత్‌స్థాయి అధికారులుగా ఉపాధ్యాయులను నియమిస్తున్నారు. వారి ద్వారానే పౌరసత్వాన్ని నిర్ధారించడం, ఆ తరువాత ఓటరుగా చేర్చాలో లేదో ఈ విధంగా పౌరసత్వాన్ని నిర్ధారించే హక్కు, లేదా రాజ్యాంగపరమైన విధి బూత్‌లెవెల్ ఆఫీసర్లుకు కట్టబెట్టడం తీవ్ర చర్చనీయాంశంగా సాగుతోంది. మరోవైపు గత ఓటర్ల జాబితాలతో ఇప్పటి నమోదు ఫారాలను పోల్చిచూస్తున్నారు. అప్పటి జాబితాల్లో ఓటరు ఏవైనా పొరపాట్లు చేస్తే ఆ కారణాలతో అతని సంతానానికి ఇప్పుడు ఓటు తిరస్కరించడం ఏమిటని పిటిషనర్లు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు పౌరసత్వానికి ఆధార్‌కార్డు మాత్రమే ప్రామాణికం కాదని సుప్రీం కోర్టు స్పష్టం చేయడం కూడా సమస్యగా మారింది. చొరబాటుదారులు కానీ, ఇక్కడ పనిచేస్తున్న విదేశీయులు కానీ రేషన్ కోసం ఆధార్ కార్డు సంపాదిస్తే వారు మన పౌరులేనని ధ్రువీకరించాలా అని సుప్రీం కోర్టు ప్రశ్నించడం సమంజమే.కానీ చాలా ప్రాంతాల్లో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆధార్ కార్డు ఒక్కటే ప్రామాణికంగా ఓటర్లు భావిస్తుంటారు. వారు తమ పౌరసత్వాన్ని నిరూపించుకునే మరే అధికారిక పత్రాలు వారి వద్ద ఉండవు. చాలామంది నిరక్షరాస్యులు కావడంతో ఈ నిబంధనలు వారికి తెలియడం లేదు. ఇవన్నీ క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాల తయారీకి ప్రతిబంధకాలవుతున్నాయి. ఓటరు నమోదు ఫారం 6 లో పేర్కొన్న వివరాలు సరైనవో, కావో నిర్ధారించుకునే అధికారం ఇసికి ఉందని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. కానీ ఆ నిర్ధారణే సరిగ్గా జరగడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. బీహార్‌లో ఏ విధంగా అనేక లోపాలతో ఈ ప్రక్రియ సాగిందో ఇప్పుడు మిగతా రాష్ట్రాల్లోనే అదే తీరులో సాగుతుండటం గమనార్హం. బ్లాక్ లెవెల్ ఆఫీసర్లు (బిఎల్ఒ) అందజేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లు నింపిన తరువాత ఆ వివరాలను 2002 2005 ఓటర్ల జాబితాలతో పోల్చిచూడడంలోనే చిక్కులు ఏర్పడుతున్నాయి. బీహార్ డేటా అక్కడి ఎన్నికల ఫలితాలను నాటకీయంగా మార్చలేకపోయినప్పటికీ ఓటర్ల లింగ నిష్పత్తిలో గణనీయమైన తగ్గుదల చూపింది. నిజమైన ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాల కోసం పెనుగులాడుతూనే ఉన్నారు. ఓటర్ల వివరాల నమోదుకు డాక్యుమెంటేషన్ ఈ 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో వచ్చే నెలలోగా పూర్తి చేయవలసి ఉంది. బిఎల్ఒలు ఇంటింటికీ వెళ్లి పరిశీలించాలన్న నిబంధన కాగితాలపైనే కనిపిస్తోంది. ఓటర్లు స్థానికంగా నివాసం ఉంటున్నట్టు ఇప్పుడు నిరూపించుకోవలసి వస్తోంది. గతంలో ఓటు వేసినా, అప్పటి ఓటర్ల జాబితాలో తన పేరు ఉన్నా సరే ఇప్పుడు పాత రికార్డులతో పనిలేకుండా తాను స్థానికుడిననే చట్టబద్ధతగా నిర్ధారించుకోడానికి రుజువు చూపించక తప్పడం లేదు. ఎన్నికల కమిషన్ చేయవలసిన ఈ బాధ్యతలన్నీ పౌరులపైనే నెట్టేయడం విమర్శలకు దారి తీస్తోంది. ఈ పరిస్థితి వల్ల చివరకు ఓటరు ప్రధాన హక్కులను తొలగించడమే అవుతుంది. ముఖ్యంగా వివాహితులైన మహిళలకు, వలసదారులకు ఇది అగ్నిపరీక్షే. స్థానిక నివాసిని గుర్తించడంలో కఠినంగా నిబంధనలు అమలు చేయాల్సిందేనని కోర్టు కూడా స్పష్టం చేయడంతో గుర్తింపు సమస్య జటిలంగా మారింది. దీన్ని గమనించి నిజమైన ఓటర్లను రక్షించే బాధ్యత పార్టీల ప్రతినిధులపైన, అధికారిక వాలంటీర్లపైన ఉందని కోర్టు సూచించింది. అసలు ఎన్యూమరేషన్ విధానం రాజ్యాంగ సమ్మతి పొందిందా లేదా? సవరించిన జాబితాల్లో తప్పులు సవరించారా లేక అలాగే కొనసాగుతున్నాయా అన్నది కోర్టు వరకు రావడం లేదు. అలాగే ఎన్నికల కమిషన్ కూడా పట్టించుకోవడం లేదు. ఎన్నికల కమిషన్ సహనంతో ఇంటింటికీ వెళ్లి పరిశీలించే పకడ్బందీ విధానం అనుసరిస్తే కానీ పొరపాట్లు తొలగిపోవు. అలా చేస్తేనే సార్వత్రిక వయోజన ఓటు హక్కును కాపాడగలుగుతారు. అంతేకాకుండా సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నకిలీ ఓటర్లను కూడా గుర్తించవచ్చు. ఈ విధంగా ఓటర్ల ప్రాథమిక హక్కును కాపాడడానికి బదులు ఓటర్ల జాబితాలను శుద్ధి చేయడమే ప్రధాన బాధ్యతగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోంది. 'సర్' ప్రక్రియ విస్తరిస్తున్న కొద్దీ విధానపరమైన పర్యవేక్షణకు మించి కోర్టు ఈ ప్రక్రియ రాజ్యాంగ బద్ధత పునాదులను పరిశీలించడం చాలా ముఖ్యం. అదే విధంగా గత కొన్నేళ్లుగా తాము ఓటర్ల జాబితాల్లోనే ఉన్నామని ఓటర్లే స్వయంగా నిరూపించుకోవాలన్న నిబంధన అనుసరించకుండా ఎన్నికల కమిషనే ఆ బాధ్యతను మళ్లీ తీసుకునేలా సుప్రీం కోర్టు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలి.

# నవయుగ వైతాళికుడు గురజాడ



నవీన యుగపు వైతాళికుడు, మహాకవి, తెలుగు జాతికి భాష, సాహిత్య రంగంలో అత్యాధునిక, అభ్యుదయ మార్గాన్ని చూపించిన మహా మనీషి గురజాడ అప్పా రావు. దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్...అన్న అద్భుత గీతం దేశభక్తిని పెంచినా, 'కన్యాశుల్కం"నాటకం ద్వారా సమాజంలో చిన్నతనపు చేష్టలను ప్రజల ముందుంచినా అది గుర జాడకే చెల్లింది. ఆయన అత్యంత ఆధునికునిగా, రచనలు అన్నిం టిలో పాత బూజును దులిపి, కొత్తదనం అందించే యత్నమే జరిగింది. గురజాడ తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి, తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీ కారులలో ఒకరు, హేతువాది. 19 వ శతాబ్దంలోను, 20 వ శతాబ్ది మొదటి దశకం లోనూ ప్రజలందరికీ అర్థమయ్యే జీవ భాషలో చేసిన రచనలు ఈనాటికీ ప్రజల మన్ననలను పొందు తున్నాయి. "అభ్యుదయ కవితా పితామహుడు" అని బిరుదు పొందిన అప్పారావు, తెలుగు సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషి చేసిన వారిలో ముఖ్యుడు. అతనుకు "కవి శేఖర" అనే బిరుదు కూడా ఉంది. గుర జాడ అప్పారావు విశాఖ జిల్లా, రాయవరం (ఎలమంచిలి) లో, మేనమామ ఇంట్లో 1862 సెప్టెంబరు 21న, వెంకట రామ దాసు, కౌసల్యమ్మ దంపతులకు జన్మించారు. గురజాడ అప్పారావు కుటుంబం వారి తాతల కాలంలో కృష్ణా జిల్లా గురజాడ గ్రామం నుండి విశాఖ మండలానికి వలస వచ్చింది. అప్పారావు తండ్రి విజయనగరం సంస్థానంలో పేష్కారుగా, రెవిన్యూ సూపర్వైజరు గాను, ఖిలేదారు గానూ పని చేసారు. తన పదవ ఏట వరకు అప్పారావు చీపురుపల్లిలో చదువు కున్నారు. తర్వాత తండ్రి మరణిం చడంతో, విజయ నగరానికి వెళ్ళారు. ఇక్కడ చాల పేదరికంలో వారాలు చేసుకుంటూ చదువు కొన సాగించారు. ఈ సమయంలో అప్పటి ఎమ్.ఆర్.కాలేజి ప్రిన్సిపాల్ చంద్రశేఖర శాస్త్రి చేరదీసి ఉండ డానికి చోటిచ్చారు. 1882లో మెట్రిక్యులేషను పూర్తిచేసి, తర్వాత 1884లో ఎఫ్. ఎ చేసారు. ఇదే సంవత్సరంలో ఏం.ఆర్. హైస్కూలులో టీచరుగా చేరారు. విజయ నగరంలో బి.ఏ చదువు తున్నపుడు వాడుక భాషా ఉద్యమ నాయకుడు గిడుగు రామమూర్తి ఆయనకు సహాధ్యాయి. వారిద్దరూ ప్రాణ స్నేహితులు. 1885లో అప్పా రావు అప్పల నరసమ్మను వివాహం చేసుకున్నారు. ముగ్గురు సంతానం - ఇద్దరు కుమార్తెలూ, ఒక కుమారుడు కలిగారు. అప్పటి కళింగ రాజ్యంగా పేరుపొందిన విజయ నగరంలోనే అప్పారావు నివసించారు. విజయనగర సంస్థాన పూసపాటి గజపతి రాజులతో అతనుకు మంచి సంబంధాలు ఉండేవి. 1887లో విజయనగరం కాంగ్రెస్ పార్టీ సమావేశంలో అతను మొదట ప్రసంగించారు. ఇదే సమయంలో సాంఘిక సేవకై విశాఖ వాలంటరీ సర్వీసులో చేరారు. 1889లో ఆనంద గజపతి డిబేటింగ్ క్లబ్బుకు ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఇదే సమయంలో తమ్ముడు శ్యామలరావుతో కలిసి ఆంగ్లంలో పద్యాలు రాసారు. వీరు రాసిన ఆంగ్ల పద్యం సారంగధర, ఇండియన్ లీషర్ అవర్లో చదివి నప్పుడు అందరూ మెచ్చు కున్నారు. అప్పుడే కలకత్తాలో ఉన్న రీస్ అండ్ రోయిట్ ప్రచురణకర్త శ్రీ శంభుచంద్ర ముఖర్జీ విని, అప్పా రావును తెలుగులో రచన చేయడానికి ప్రోత్సహించారు. ఆంగ్లంలో యెంత గొప్పగా వ్రాసినా అది పర భాషేనని, తన మాతృ భాషలో ఇంకా గొప్పగా వ్రాయగలరని ప్రోత్సహించాడు. ఇండియన్ లీషర్ అవర్ ఎడిటరు గుండుకుర్తి వెంకట రమణయ్య కూడా ప్రోత్సహించాడు. 1891లో విజయనగర సంస్థానంలో సంస్థాన శాసన పరిశోధకునిగా గురజాడ నియామకం పొందారు. 1897లో మహారాజా ఆనంద గజపతి చిన్న వ్యాధితో కాలం మృతి చెందాక, మహారాణి అప్పల కొండమాంబకు వ్యక్తిగత కార్యదర్శిగా, 1884లో మహారాజా కాలేజి వారి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా, 1886లో డిప్యూటీ కలెక్టరు ఆఫీసులో హెడ్ క్లర్కుగా, 1887లో కళాశాలలో అధ్యాపకునిగా, 1886లో రాజా వారి ఆస్థానంలో, 1911లో మద్రాసు యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ స్టడీస్‌లో సభ్యునిగా విధులు నిర్వర్తించారు. గిడుగు రామమూర్తితో కలిసి వాడుక భాషా వ్యాప్తికి ఉద్యమించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కన్యా శుల్కము నాటకాన్ని 1890 ప్రాంతాల్లో పూర్తి వాడుక భాషలో రచించారు. ఆ రోజుల్లో ప్రబలంగా వున్న కన్యా శుల్కము, వేశ్యా వృత్తి వంటి దురాచారాలపై విమర్శ ఈ నాటకానికి కథావస్తువు. 1892లో నాటకపు తొలి ప్రదర్శన జరిగింది. 1897లో కన్యా శుల్కము తొలి కూర్పును మహారాజా ఆనంద గజపతికి అంకితమి చ్చారు. ఇప్పుడు మనకు దొరుకుతున్న కన్యాశుల్కము రెండవ కూర్పును 1909లో రచించారు. 1892లో గురజాడ కన్యా శుల్కము నాటకాన్ని తొలిసారిగా ప్రదర్శించారు. మొదటి ప్రదర్శనకే ఎంతో పేరు వచ్చింది. దీనితో సాహిత్యంలో వాడుక భాష ప్రయోగానికి ఒక రకంగా నాంది పలికింది. సాంఘిక ఉపయోగంతో పాటు రసజ్ఞుల ఆనందానికి కూడా వాడుక భాష వాడవచ్చని ఈ నాటకం నిరూపించింది. దీని విజయంతో, అప్పారావు ఈ ఆలోచన సరళిని అవలంబించి ఇతర సాహిత్య కర్తలను వెదక సాగారు. ఈ సరళికి అతని చిన్ననాటి స్నేహితుడు చీపురు పల్లిలో తన సహాధ్యాయి అయిన గిడుగు రామమూర్తి ముఖ్యుడు. 20వ శతాబ్ది తొలి నాళ్ళలో జరిగిన వ్యవహారిక భాషోద్యమంలో గురజాడ అప్పారావు గిడుగు రామమూర్తి పంతులుతో కలిసి పోరాటం సలిపారు. వారిద్దరూ కలిసి పత్రికల్లో, సభల్లో, మద్రాసు విశ్వ విద్యాలయంలో గ్రాంథిక భాషా వాదులతో అలసట ఎరగకుండా తల పడ్డారు. గిడుగు వాదనా బలానికి, గురజాడ రచనా శక్తి వ్యావహారిక భాషోద్యమానికి వినియోగ పడ్డాయి. వాడుక భాష ప్రయోగానికి వ్యతిరేకి అయిన కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రి కూడా ఈ నాటకం సాహితీ విలువలను ప్రశంసించడంతో అప్పారావుకు ఎంతో పేరు వచ్చింది. 1896లో "ప్రకాశిక", అన్న పత్రికను మొదలు పెట్టారు. 1897లో కన్యాశుల్కాన్ని వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, మద్రాసు వారు ప్రచురించారు. 1909లో కన్యా శు ల్కం తిరగ రాసారు. 1910లో రాసిన "దేశమును ప్రేమించు మన్నా", అనే దేశభక్తి గీతం ఎంతో ప్రసిద్ధి పొందింది. 1911లో మద్రాసు విశ్వ విద్యాలయం బోర్డు అఫ్ స్టడీస్లో నియమించ బడ్డారు. అదే సంవత్సరంలో, స్నేహితులతో కలిసి ఆంధ్ర సాహిత్య పరిషత్తు ప్రారంభించారు. 1913లో అప్పారావు పదవీ విరమణ చేసారు. అప్పటి నుండి అనా రోగ్యంతో బాధ పడేవారు. ఇదే సమయంలో మద్రాస్ విశ్వ విద్యాలయం వారు "ఫెలో"తో గౌరవించారు. చివరికి, 53 సంవత్సరాల వయసులో 1915 నవంబర్ 30 న గురజాడ మరణించారు. ఆయన రచించిన కన్యాశుల్కం నాడు వీధి వీధినా నాటక రూపంలో మారు మ్రోగిపోయింది. సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబ నేపథ్యంలో పుట్టి పెరిగిన వ్యక్తిగా, స్త్రీల స్థితిపై సహానుభూతిని చూపటం గురజాడకు సహజమైన పరిణామం. అతి బాల్య వివాహాలూ, నిర్బంధ వైధవ్యాలూ, అతి కఠినమైన నైతిక చట్రాలూ, ఆర్థిక పరాధీనతలతో నలిగి పోతున్న ఆ స్త్రీలకు మద్దతుగా నిలవటాన్ని తన ప్రధాన కర్తవ్యంగా స్వీకరించింది ఆయన సాహిత్యం ముఖ్యంగా కన్యా శుల్కం.125 ఏళ్ల తర్వాత కూడా నేటికీ రంగ స్థలానికి వన్నెలు తెస్తూనే ఉంది. 'పుత్తడి బొమ్మ పూర్ణమ్మ' గేయ తరంగం మనుషుల మెదళ్లలో దూరి ఆలోచనలు రేకెత్తించింది. 'దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్' అంటూ కొత్త నిర్వచనమిచ్చిన తేజోమూర్తి... 'మంచి అన్నది మాల అయితే ఆ మాల నేనవుతా' అని అంటరాని తనంపై కత్తిదూసిన మానవతా మూర్తి గురజాడ! ఆయన రచనల్లోని పాత్రలు ఒక్కొక్కటి ఒక్కో సంచలనం. తెలుగు నాట సాహితీ విప్లవ ప్రకంపనలు సృష్టించిన శ్రీశ్రీ అంతటి వారే... 'నా అడుగుజాడ గురజాడ' అన్నారు."గురజాడ 1915 లో చనిపోలేదు. అప్పుడే ఆయన జీవించడం ప్రారంభించారు" - దేవులపల్లి "కృష్ణశాస్త్రి... నాదృష్టిలో కవిత్రయమంటే తిక్కన, వేమన, గురజాడ"! - శ్రీశ్రీ... ప్రాచీన భారతీయ సాహిత్యం నుంచి, పాశ్చాత్య సాహిత్యంతో లోతైన పరిచయం దాకా విస్తరించిన అధ్యయనం గురజాడది. ఫ్రెంచ్ విప్లవాన్నీ, సాహిత్యాన్నీ గురించిన అవగాహన, ఇతర దేశాల్లో జరుగుతున్న ప్రజాస్వామిక రాజకీయోద్యమాల గురించి తెలుసుకోవటమూ ఆయన దృష్టిని విశాలం చేశాయి.

# పండితుల పామరులను అలరించిన విశిష్ట శైలి "సిరి వెన్నెలది"

తెలుగు సంగీత సినీ వినీలాకాశంలో మూడున్నర దశాబ్దాల పైగా వేలాది పాటలు రాసిన చేయి తిరిగిన కలం శాశ్వతంగా ఆగి పోయి మూడేళ్లు అయింది. నిమో నియా ( ఊపిరితిత్తుల క్యాన్సర్) కారణంగా హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో నవంబర్ 2021 24న చేరిన సిరివెన్నెల సీతారామ శాస్త్రి నవంబర్ 30 సాయంత్రం ఆరోగ్య పరిస్థితి ఒక్కసారిగా విష మించి ఈ లోకాన్ని వదిలి వెళ్ళిన నేపథ్యం విదితమే.సిరివెన్నెల సీతారామశాస్త్రి అసలు పేరు చంబోలు సీతారామ శాస్త్రి. విశాఖపట్నం జిల్లాలోని అనకాపల్లి మండలంలో మే 20, 1955 వ తేదీన వేద పండితుడు, డా.సి.వి.యోగి, అమ్మాజి (సుబ్బలక్ష్మి)కి జన్మించారు. అనకాపల్లి లోని మున్సిపల్ స్కూల్‌లో పాఠశాల విద్యను పూర్తి చేశారు. ఆంధ్రా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్‌లో చేరి, ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువును మధ్యలోనే ఆపేశారు. అనంతరం అనకాపల్లిలోని బీఎస్ఎన్ఎల్ శాఖలో ఉద్యోగంలో చేరారు. ఆ సమయంలో ఆర్ఎస్ఎస్‌లో చురు కైన పాత్ర పోషించారు. చిన్నతనం నుంచి సందేశాత్మక, దేశభక్తి గీతాలు రాయడం సీతారామ శాస్త్రికి అలవాటు. అనేక కార్యక్రమాల్లో సైతం సొంతంగా పాటలు రాసి అలపించేవారు.1983లో కాకినాడలో జరిగిన ఒక కార్యక్రమంలో సినీ దర్శకుడు కళాతపస్వి కె.విశ్వనాథ్ ను కలిసే అవకాశం కలుగగా, సీతారామ శాస్త్రి ప్రతిభను కె.విశ్వనాథ్ గుర్తించారు. ఆయన చిత్రంలో పాటలు రాసే అవకాశం ఇచ్చారు. సిరివెన్నెల సినిమాలో ఆయన రాసిన పాటలు ఎంతగానో జనాదరణ పొందాయి. అలా ఆ సినిమా పేరే సీతారామశాస్త్రి ఇంటి పేరుగా మారింది. రాసిన తొలి పాట 'విధాత తలపున'కే నంది అవార్డు దక్కించుకున్న ఘనత సీతారామ శాస్త్రికే దక్కిన అరుదైన గౌరవం. మూడున్నర దశాబ్దాల సినీ జీవితంలో 800కు పైగా చిత్రాలలో, సిరివెన్నెల మూడు వేలకు పైగా పాటలు రాశారు. విరించినై బ్రహ్మను నేనై, విర చించితిని = రచించితిని, ఈ కవనం = ఈ కవిత్వం, విపంచినై = వీణనై, వినిపించితిని = వినిపిస్తున్నా, ఈ గీతం =ఈ పాటను అంటూ బ్రహ్మగా కొంగ్రొత్త రచనల పరంపర సృష్టించి, చదువుల తల్లి వీణ సాయంతో వినిపించడం ప్రారంభించిన సిరివెన్నెల సినీ లోకానికి, తెలుగు ప్రేక్షకుల మదిలో నిలిచిపోయే సుమధుర గీతాలెన్నింటినో రాశారు. తెలుగులో ప్రజానీకానికి తెలిసిన, తెలియని సాహిత్య ప్రక్రియలన్నింటినీ పలకరించారు, ప్రజల హృద యాలకు చేర్చారు సిరివెన్నెల. విధాత తలంపున ప్రభవించినది... అంటూ ఆయన రాసిన మొదటి పాటే తెలుగు సినీ ప్రేక్షకుల గుండెల్లో ఆయనకు స్థానం సంపాదించి పెట్టింది. విధాత తలపున ప్రభవించినది.. సిరివెన్నెల రాసిన



తొలి పాట. చివరిసారిగా.. అఖిల్ నటించిన మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ చిత్రంలో చిట్టు అడుగు అనే పాట రాశారు. చాలా రకాల పాటలను రాసారు. సంప్రదాయ కవిత్వం దగ్గర నుండి జానపద గీతాల వరకు అన్నింటి లోనూ తన ప్రతిభను నిరూపించు కున్నారు. పండితుల నుండి పామరుల వరకు అందరిని అలరించిన విశిష్ట శైలి ఈయన సొంతం. తన ఉత్తమ విమర్శకు రాలిగా తన భార్య 'పద్మావతి'ని పేర్కొనే సీతారామశాస్త్రి తన గురువుగా శ్రీ వై. సత్యారావు అని చెప్పేవారు.ప్రముఖ తెలుగు, హిందీ చలనచిత్ర దర్శకుడు రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన గాయం తెలుగు సినిమాలో నిగ్గదీసి అడుగు ఈ సిగ్గు లేని జనాన్ని... అని పాట పాడే ప్రభావ శీలమయిన పాత్రలో తను వ్రాసి నటించగా, తను వ్రాసిన పాటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నంది పురస్కారం లభించటం విశేషం. సినీ సాహిత్య రంగంలో చేసిన సేవలకు గానూ కేంద్ర ప్రభుత్వం సిరివెన్నెల సీతారామశాస్త్రిని పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. ఆయన సినీ కెరీర్‌లో మొత్తం 11 నంది అవార్డులు, నాలుగు ఫిలింఫేర్ అవార్డులు అందు కున్నారు.ఉత్తమ గేయ రచయితగా :1986 సిరివెన్నెల, 1987 - శ్రుతిలయలు, 1988 - స్వర్ణకమలం, 1993 - గాయం, 1994 - శుభలగ్నం, 1995 - శ్రీకారం, 1997 - సింధూరం, 1999 - ప్రేమకథ, 2005 - చక్రం, 2008 - గమ్యం, 2013 - సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు చిత్రాలలో ఆయన రాసిన పాటలకు , ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నంది పురస్కారాలు, ఆయనకు లభించాయి. 2005 - నువ్వొస్తా నంటే నేనొద్దంటానా, 2008 - గమ్యం - ఎంతవరకు, 2009 - మహాత్మ - ఇందిరమ్మ, 2015 - కంచె దక్షిణాది ఫిల్మ్‌ఫేర్ పురస్కారాలు పొందారు.

# రామగుండం అభివృద్ధికి 17,000 కోట్లు

**కార్మికులకు మిఠాయిల పంపిణీ**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం ప్రాంత అభివృద్ధికి వేదికగా తెలంగాణ ప్రభుత్వం ఇటీవల చేసిన భారీ నిర్ణయాన్ని పురస్కరించుకొని స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్మికులతో ఆనందాన్ని పంచుకున్నారు. రామగుండం అభివృద్ధి ప్రదాతగా పేరుగాంచిన శాసనసభ్యులు . రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆదేశాల మేరకు, ఆర్.జి-1 జనరల్ మేనేజర్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. తెలంగాణ క్యాబినెట్ 1ఐ800 మెగావాట్ల పవర్ ప్లాంట్ రామగుండంలో, అలాగే సింగరేణి లింగాపూర్ ఓసిలో 500 మెగావాట్ల సివిరేజ్ ప్లాంట్ కోసం మొత్తం ?17,000 కోట్లు కేటాయించడం ప్రాంత అభివృద్ధికి ప్రధాన మైలురాయిగా భావిస్తున్నారు. ఈ శుభ సందర్భాన్ని గుర్తుగా కార్మికులతో కలిసి నాయకులు ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, సీనియర్ నాయకుడు కాల్వలింగ స్వామి, మాజీ కార్పొరేటర్ ముస్తఫా, వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పారపు శ్రీనివాస్, నాయకులు నాయిని ఓదెలు, 4మెన్ కిరణ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. స్థానికులు ప్రభుత్వం తీసుకున్న ఈ కీలక నిర్ణయం రామగుండం పరిశ్రమల అభివృద్ధికి దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు.

## మార్చాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారతమ్మ నామినేషన్ దాఖలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జి భారతమ్మ నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని నన్ను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అండ దండలతో పోటీ చేస్తున్నట్లు రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు అనేక విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషితో వల్ల మార్చాల గ్రామానికి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశానని జి భారతమ్మ తెలిపారు. మార్చాల గ్రామ ప్రజలు భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మీ భారతమ్మ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఊర్కొండ మండలంలోని గుడిగాని పల్లి గ్రామానికి చెందిన బీమని అంజమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 అందజేశారు. కార్యక్రమంలో మృతురాలి భర్త బీమని జంగయ్య, కుమారుడు ఆంజనేయులు, కూతురు భవిత, మాజీ సర్పంచులు రజిత కృష్ణయ్య, జంగమ్మ జంగయ్య, మాజీ వార్డు సభ్యులు కవిత రుక్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు విజేందర్ రెడ్డి, పిల్లేల్ల యాదయ్య, టైగర్ జంగయ్య, బీమని లక్ష్మయ్య, సాయిలు, రవీందర్,కర్రె వెంకటయ్య, జోగు శ్రీపతి, వెంకటేష్, శేఖర్ తదితరులు ఉన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నుకుంటే 20 లక్షలు

**- ఎమ్మెల్యే మెగా రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి :** ప్రస్తుతంగా జరుగుతున్న మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకోబడే గ్రామాలకు తన ఎస్ డి ఎఫ్ నిధుల నుంచి రూ.20 లక్షలు మంజూరు చేస్తానని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రకటించారు. గ్రామాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఏకగ్రీవ నిర్ణయాలకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు అల్లూరు నిర్మలకు ఆహ్వానం

**పి.ఎం. స్వనిధి పథకంలో విజయవంతమైన మహిళకు ప్రత్యేక గౌరవం**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రాబోయే జనవరి 26, 2026న న్యూఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు అల్లూరు ప్రాంతానికి చెందిన చిరు వ్యాపారి బాలసాని నిర్మలకు ప్రభుత్వ తరపున ప్రత్యేక ఆహ్వానం లభించింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, రామగుండం మున్సిపల్ కమిషనర్ జల్దా అరుణశ్రీ ఆమెను అభినందించారు.పి.ఎం. స్వనిధి పథకంలో మొదటి విడత 10,000 రూపాయలతో కిరాణా దుకాణం, రెండవ విడత 20,000తో చీరల వ్యాపారం, తాజాగా మూడవ విడత 50,000తో వ్యాపారం విస్తరించి ఆదర్శంగా నిలిచిన నిర్మల డిజిటల్ లావాదేవీలలో అత్యధికంగా రూ. 5,340



క్యాష్‌బ్యాక్ సంపాదించి ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ నేపథ్యంలో నిర్మల భర్త బాలసాని రవికుమార్ గౌడ్తో కలిసి జాతీయ వేడుకలకు హాజరయ్యేందుకు మెప్మా మిషన్ డైరెక్టర్ నుండి అధికారిక ఆహ్వానం అందుకుంది.

# పోలీసు సేవలు అమూల్యం

**కుటుంబానికి సమయం కేటాయించాలి**

**రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా**

**ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులకు ఘన సన్మానం**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలంగా ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేసి ఉద్యోగవిరమణ పొందిన పోలీసు అధికారులను కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఘనంగా సన్మానించారు. కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన అధికారులు ఏఆర్ ఎస్ఐ ఫారికొద్దిన్, కమిషనరేట్ అర్మూర్ బెల్లంపల్లిలకు పొగడ్తల వర్షం కురిపించారు. సీపీ పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.

**ఈ సందర్భంగా కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ**

"పోలీసులు తమ కుటుంబాల కంటే సమాజాన్ని ముందుంచి పనిచేస్తారు. ప్రజల రక్షణ కోసం రాత్రింబగళ్లు సేవలో ఉండే వారు పోలీసులు మాత్రమే. ఉద్యోగవిరమణ చేసిన అధికారులు అనేక ఒడిదుడుకులను తట్టుకుని, కఠిన పరిస్థితుల్లో కూడా శాంతి భద్రతలను కాపాడారు. వారి సేవలు రేపటి తరం పోలీసులకు ఆదర్శప్రాయమైనవి" అని తెలిపారు అలాగే, ఉద్యోగవిరమణ అనంతరం ఆరోగ్యం కోసం



వ్యాయామం, యోగను అలవాటు చేసుకోవాలని, ఇకపై తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా, ప్రశాంతంగా సమయం గడపాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఆర్ఐలు దామోదర్, మల్లేశం, రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం, పదవీవిరమణ చేసిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవం


**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం కార్పొరేషన్ పరిధిలోనీ రెండవ డివిజన్లో పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు పౌర హక్కుల ప్రాముఖ్యత, చట్టపరమైన రక్షణ, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి 2వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదునూరి రవి, మండల రెవెన్యూ అధికారి గిరిధవార్ రాజేందర్, ఎన్‌టిపిసి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ తిరుపతి, ఇతర విభాగాల అధికారులు, స్థానిక ప్రతినిధులు హాజరయ్యారు. అధికారులు మాట్లాడుతూ పౌర హక్కుల పరిరక్షణలో ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించుకోవాలని, సామాజిక సమానత్వం, న్యాయపరమైన రక్షణ అందరికీ అందాలని పేర్కొన్నారు. ప్రజల్లో చట్టాలపై అవగాహన



పెంపొందితేనే సమాజం పురోగమిస్తుందని అన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో అక్కపాక శ్రీకాంత్ రాజు యాదవ్ పాల్గొని పౌర హక్కులపై అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని ప్రత్యేకంగా వివరించారు. .స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మాతృమండలి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీదేవి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల,కల్వకుర్తిలో శనివారం మాతృమండలి ఆధ్వర్యంలో మహిళా సప్తశక్తి సంఘం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ శ్రీదేవి హాజరై మహిళలు పిల్లల పెంపకంలో పాటించవలసిన ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ప్రధాన వక్తలుగా పాల్గొన్న నిర్మల మాతాజీ కుటుంబ ప్రబోధన్ పై ప్రసంగించి, కుటుంబంలో మహిళల పాత్ర, కుటుంబ సభ్యులు కలిసి భోజనం చేయడం వంటి సంస్కార విలువల గురించి వివరించారు. రాధిక నారీ శక్తి యొక్క యోగదానం గురించి మాట్లాడుతూ, పురాతన కాలంలో మహిళలు రాణులుగా రాజ్యపాలనలో ఏ విధంగా ముఖ్య పాత్ర పోషించారో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు సేవకుల రాజు ఆచార్యులు, మాతాజీలు మరియు ప్రబోధ కారిణి సభ్యులు



పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పడిపూజకు భక్తులను ఆహ్వానించిన మనాలి ఠాకూర్

**గోదావరిఖని పలు ప్రాంతాల్లో ప్రజలను ప్రత్యక్షంగా కలిసిన ఎమ్మెల్యే సతీమణి**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం)** రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, వారి సతీమణి మనాలి ఠాకూర్ గోదావరిఖనిలోని పలు ప్రాంతాలను సందర్శించి ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకున్నారు. స్థానికులతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిసెంబర్ 5వ తేదీన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో నిర్వహించబోయే అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి భక్తులందరూ తప్పక హాజరుకావాలని ఆమె ప్రత్యేక ఆహ్వానించారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ భక్తులతో హృదయపూర్వకంగా మాట్లాడిన మనాలి ఠాకూర్ , అయ్యప్ప స్వామి అనుగ్రహంతో కార్యక్రమం ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు.

## సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు నిలిచిపోవడంపై టి యు సి ఐ ఆందోళన

**అగ్ని ధార న్యూస్,( రామగుండం)** సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు రెండు నెలలుగా వేతనాలు చెల్లించక పోవడంపై ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) యాజమాన్యాన్ని తీవ్రంగా ప్రశ్నించింది. శనివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ ప్రకటనలోసింగరేణి డైరెక్టర్ జారీ చేసిన "ప్రతి నెల 7వ తేదీలోపు వేతనాలు చెల్లించాలి " అనే సర్క్యులర్‌ను అధికారులు అమలు చేయకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని పేర్కొన్నారు. కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోకుండా, వేతనాలు అడిగిన కార్మికులపైనే ఒత్తిడి పెంచుతున్న యాజమాన్యం తీరును



టి యు సి ఐ ఖండించింది.ఫారెస్ట్రీ సహా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేసి, సర్క్యులర్‌ను కఠినంగా అమలు చేయాలని యూనియన్ డిమాండ్ చేసింది.

## మార్చాల బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కృష్ణారెడ్డి నామినేషన్ దాఖలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తలుసని కృష్ణ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మార్చాల గ్రామ బీఆర్ఎస్ పార్టీ అండ దండలతో పోటీ చేస్తున్నట్లు తలసాని కృష్ణారెడ్డి తెలిపారు. మార్చాల గ్రామానికి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశానని గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మార్చాల గ్రామ ప్రజలు భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు, గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కడ్తాల్ లో ఘనంగా దీక్ష దివాస్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ మండలలో దీక్ష దివాస్ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధన దశ, దిశను మార్చిన అపురూప ఘట్టం దీక్షా దివస్. 'తెలంగాణ వచ్చిందో.. కేసీఆర్ సచ్చుడో', 'కేసీఆర్ శవయాత్రో. తెలంగాణ జైత్రయాత్రో' అని ప్రకటించి ఆమరణ నిరాహారదీక్ష కోసం సిద్దిపేటకు బయలుదేరి సరిగ్గా నేటికి 16 ఏండ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా బి అర్ ఎస్ శ్రేణులు దీక్ష దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కడ్తాల్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్ష దివాస్ కార్యక్రమానికి లికడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ పాల్గొని కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో అమరులయ్యారని వారి ప్రాణ త్యాగానికి ప్రతిఫలం తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. ఈరోజు తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ పార్టీ, అనుభవం లేని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను ప్రజలు గమనిస్తూ ఉన్నారని ప్రస్తుతం జరగబోతున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ డైరెక్టర్ సేవ్య నాయక్ నాయకులు లాయక్ అలీ నరసింహ అశోక్ రామచంద్రయ్య మహేష్ పాండు నాయక్ దాసు యాదయ్య నాగర్జున్ కృష్ణ జంగయ్య రాజు శ్రీకాంత్ సురేష్ సత్యం రవి వెంకటేష్ జగన్ శేఖర్ కుమార్ అంజి కుమార్ మల్లేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కల్వకుర్తి డివిజన్ లోని ఐదు మండలాలకు కల్వకుర్తి వెల్దండ ఊరుకొండ చారకొండ వంగూరులకు అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు కే బాలరాజు జిల్లా గౌరవాధ్యక్షులు మురళీధర్ రెడ్డి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యులు పాల్గొన్నారు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఐదు లక్షల ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి జిల్లాలో 108 అంబులెన్స్ సేవల్లో కీలక పాత్ర పోషిస్తున్న పైలెట్ సతీష్ ఇటీవల అకాల మరణం చెందటంతో మృతుడి కుటుంబానికి ఈఎమ్ఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసె సంస్థ కార్యాలయంలో శనివారం సంస్థ తెలంగాణ ఇంచార్జ్ సుధాకర్, హెచ్ ఆర్ డిపార్ట్మెంట్ కు చెందిన అధికారులు కిషోర్, రవీంద్ర ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ. 5 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ క్లైమ్ చెక్కు ను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు కాపాడే అత్యవసర సేవల్లో పనిచేసే సిబ్బందికి రక్షణ కల్పించేందుకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యనిర్వహణ అధికారి మేనేజర్ జనార్దన్, పెద్దపల్లి జిల్లా జంపాల కుమారస్వామి పాల్గొన్నారు.

## నామినేషన్ వేసే అభ్యర్థులకు సూచనలు




**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** గ్రామ పంచాయతీ 2వ విడత ఎన్నికల్లో భాగంగా ఆదివారం నుండి నామినేషన్ ప్రక్రియ మొదలుకానున్న నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల అధికారులు, పోలీసులు నామినేషన్ వేసే అభ్యర్థులకు శనివారం పలు సూచనలు చేశారు, ఈ సందర్భంగా ఎంపీడీఓ మసూద్ షరీఫ్ మాట్లాడుతూ మండలంలోని 4,5 గ్రామాలను కలిపి ఒక క్లస్టర్ గా విభజించి మొత్తం 7 నామినేషన్ కేంద్రాలను నిర్ణయించడం జరిగిందని,ఆయా గ్రామల పరిధిలోని నామినేషన్ కేంద్రాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5గంటల నిర్ణీత సమయంలో మాత్రమే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు సంబంధిత పత్రాలతో నామినేషన్ దాఖలు చేయాలని మరియు నామినేషన్ కేంద్రాలలోకి నామినేషన్ వేయుటకు వచ్చిన వ్యక్తి తో పాటు కేవలం ఇద్దరినీ మాత్రమే అనుమతి ఇవ్వడం జరుగుతుందని అలాగే నామినేషన్ వేసే అభ్యర్థి జనసమూహంతో ర్యాలీగా వచ్చేటట్లు అయితే ముందుగానే తహశీల్దార్ అనుమతి పొందాలని తెలిపారు, ఎస్సై చైతన్య కిరణ్ మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాలలోకి నామినేషన్ వేయుటకు వచ్చిన వ్యక్తి తో పాటు కేవలం ఇద్దరినీ మాత్రమే అనుమతి ఉన్నందున మిగతా వాళ్ళు,వారి వాహనాలు కేంద్రాల నుండి 200 మీటర్ల దూరంలో ఉండాలని సూచిస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

## రామచందర్ శరీర దానంతో సమాజానికి ఆదర్శంగా నిలిచాడు పలుస శంకర్ గౌడ్



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి బస్వానగడ్డకు చెందిన రైల్వే శాఖ రిటైర్డ్ ఉద్యోగి చీర్ల రాంచందర్ గారు ఆనారోగ్యంతో మరణించగా, తన చివరి కోరిక మేరకు కుటుంబ సభ్యులు ఆయన శరీరాన్ని మెడికల్ కాలేజ్‌కు దానం చేశారు. రాంచందర్ ఇంటిని సందర్శించిన వనపర్తి సాహితీ కళా వేదిక అధ్యక్షుడు పలస శంకర్ గౌడ్, "అన్ని దానాలకన్నా శరీర దానం అత్యంత మహత్తరం" అని పేర్కొంటూ కుటుంబ సభ్యులను అభినందించారు. రాంచందర్ కుటుంబం సమాజానికి నిజమైన ఆదర్శమన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ చంద్రశేఖర్, జిహెచ్ఎం గణేష్ కుమార్, గంధం నాగరాజు, బండారు శ్రీనివాస్, శ్రీధర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం మణుగూరు రైల్వే లైన్‌కు గ్రీన్ సిగ్నల్

### పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృషి ఫలితం
### మేడారం జాతరకు వెళ్లే భక్తులకు పెద్ద వరం



**అగ్నిధార న్యూస్,(రామగుండం):** పెద్దపల్లి జిల్లా ఎన్నేళ్లుగా ఎదురుచూస్తున్న కీలక రైల్వే ప్రాజెక్ట్ అయిన రామగుండం మణుగూరు కొత్త రైల్వే లైన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విషయాన్ని రైల్వే శాఖ సహాయక మంత్రి రవ్నీత్ సింగ్ అధికారిక లేఖ ద్వారా పెద్దపల్లి ఎంపీ శ్రీ గడ్డం వంశీ కృష్ణకు తెలియజేశారు. మణుగూరు రామగుండం 208 కిలోమీటర్ల కొత్త రైల్వే లైన్ సర్వే పూర్తయ్యిందని, డీపీఆర్ సిద్ధమైందని, మొత్తం ఖర్చు రూ.3,998 కోట్లుగా అంచనా వేసినట్లు లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ సాధనలో ఎంపీ వంశీ కృషి ప్రత్యేకంగా నిలిచింది. పలు మార్లు రైల్వే మంత్రిత్వశాఖను కలిసి సమస్యను వివరించి, ప్రాంతీయ ప్రజల అవసరాలను ముందుంచి, రైల్వే లైన్ ప్రాముఖ్యతను ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. దాదాపు పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్ట్‌కి మళ్లీ ఊపిరిపోస్తూ గ్రీన్ సిగ్నల్ రావడంలో ఎంపీ వంశీ పాత్ర కీలకమని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**మేడారం జాతరకు భక్తులకు భారీ సౌలభ్యం**

ఈ రైల్వే లైన్ అమలు అయితే పరిశ్రామిక, రవాణా రంగాలతో పాటు మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే లక్షలాది భక్తులకు ఇది గొప్ప వరంగా మారనుంది. ఇప్పటి వరకు రోడ్డు మార్గంపై మాత్రమే ఆధారపడుతున్న భక్తులకు భవిష్యత్తులో రైలు సేవలు అందుబాటులోకి రానుండడం వల్ల జాతర సమయంలో భారీ రద్దీ గణనీయంగా తగ్గుతుంది. ప్రత్యేక రైళ్లు నడిపేందుకు వీలవుతుంది. రామగుండం మణుగూరు ఏటూరునగరం నాగారం ప్రాంతాల్లో కనెక్టివిటీ మెరుగుపడుతుంది. ప్రయాణం మరింత సురక్షితం, వేగవంతం, సౌకర్యవంతం అవుతుంది పరిశ్రమలకు, సింగరేణి ప్రాంతాలకు పెరిగే లాభాలు కొత్త రైల్వే లైన్ వల్ల సింగరేణి బొగ్గు ఖనిజ ప్రాంతాలకు రవాణా సౌలభ్యం పెరుగుతుంది. పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన లాజిస్టిక్? మార్గాలు బలపడతాయి. ప్రాంతీయ ఆర్థిక కార్యకలాపాలు వేగవంతమవుతాయి.

**ప్రాంత ప్రజల్లో హర్షం**

ఎన్నేళ్ల కల నెరవేరినందుకు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. "ఎంపీ గడ్డం వంశీ పట్టుదల వల్లే ఈ ప్రాజెక్ట్ కి మళ్లీ ప్రాణం వచ్చింది. ఇప్పుడు నిజంగా జిల్లాకు అభివృద్ధి దిశగా దారి తీయబడింది" అని స్థానికులు పేర్కొంటున్నారు. రామగుండం మణుగూరు రైల్వే లైన్ రూపుదిద్దుకుంటే పెద్దపల్లి జిల్లా అభివృద్ధి చరిత్రలో ఇది కీలక మైలురాయిగా నిలవనుందనే అభిప్రాయం నిపుణులు వ్యక్తం చేస్తున్నారు.

# సీఎం సొంత ఊరు కొండారెడ్డిపల్లిలో సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నిక





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** నాగర్ కర్నూలు జిల్లా వంగూరు మండలం ముఖ్యమంత్రి స్వగ్రామమైన కొండారెడ్డి పల్లిలో పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ స్థానం ఏకగ్రీవం చేసేందుకు స్థానిక నాయకులు కసరత్తు చేపట్టారు. ఈ సారి సర్పంచ్ స్థానం ఎస్సి కి రిజర్వుడ్ అయింది, దీంతో గ్రామస్తులంతా ప్రస్తుతం కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న వ్యక్తిని సర్పంచి అభ్యర్థిగా మల్లెపాకుల వెంకటయ్య అలియాస్ మోహన్ ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు తీర్మానించారు. వార్డు సభ్యుల పదవులకు కూడా కొండారెడ్డిపల్లి గ్రామంలో 10 వార్డులకు ఒక్కొక్క నామినేషన్ దాఖలు చేయనున్నారు. గ్రామంలో 184 కోట్లతో ప్రతి ఇంటికి సోలార్ సిస్టమ్, మిల్క్ చిల్లింగ్ సెంటర్, వెటర్నరీ హాస్పిటల్, నాలుగు లైన్ల రోడ్డును ఏర్పాటు చేశారు. గతంలో అభివృద్ధికి నోచుకోని కొండారెడ్డిపల్లి గ్రామం రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత రోల్ మోడల్ విలేజ్ గా గుర్తింపు పొందింది. దీంతో గ్రామస్తులు గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవానికి ఆమోదం తెలిపారు.

# ఉద్యోగ విరమణ పొందిన దాసి రాజేశంకు ఘన సత్కారం




**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** 39 సంవత్సరాలు పనిచేసి ఈనెలాఖరుతో సింగరేణి ఉద్యోగ విరమణ పొందుతున్న ఆర్జీ3 ఓసీ1 ఈపిజిహెచ్ దాసి రాజేశంను ఓసి1 ఆపరేషన్స్ సైట్ ఆఫీస్ నందు సింగరేణి యాజమాన్యం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. రాజేశం మంచి టెక్నీషియన్ హెల్పర్ గా పనిచేస్తూ అందరితో కలివిడిగా ఉంటూ ఎలాంటి వివాదాలకు, ఆటంకాలకు పాల్పడకుండా, సౌముడిగా పేరున్న వ్యక్తిగా అందరి మన్నులు పొందారు. ఐఎన్టియూసి సభ్యుడిగా ఉన్న రాజేష్ ను ఐఎన్టియూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఘనంగా సన్మానించడం జరిగింది. మరియు గని మేనేజర్ రావుల పాపయ్య, అధికారులు బైరి రమేష్, మధు, అజయ్ కుమార్, పోలు రాజు, ఏఐటీయూసీ నాయకులు శేఖర్, కార్మిక యూనియన్లు, వివిధ సెక్షన్ నుండి తోటి ఉద్యోగులు, బంధువులు, కుటుంబ సభ్యులతో పాటు ఐ ఎన్ టి సి నాయకులు పగిడి ధరింపజేసి, శాలువాలు, కండువాలతో ఘనంగా సన్మానించి బహుమతులు జ్ఞాపకాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి, కొండల్ రెడ్డి, కొలిపాక సారయ్య, ఏం ప్రభాకర్ రెడ్డి, రాజన్న, రామచంద్రరావు, రవికుమార్, శ్రీనివాస్, తిరుపతి, నాగరాజు రవికుమార్, శ్రీనివాస్, కుందారపు బాపన్న లు పాల్గొన్నారు.

## శివసేన - సేవా సమితి కమిటీ నియామకం



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండల "శివసేన - సేవా సమితి" నూతన కమిటీ నియామకం శనివారం జరిగింది. శివసేన - సేవాసమితి మండల గౌరవ అధ్యక్షులుగా పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, అధ్యక్షులుగా గన్నెవరపు రవి, ఉపాధ్యక్షులుగా బిల్లా వెంకటేశ్వర్లు నియమితులైనారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా దేవునూరి చంద్రమౌళి, తూండ్ల శ్రీనివాస్, గుంపుల సతీష్, తాటికొండ రాజశేఖర్, గర్రెపల్లి సత్యం, జమాల్ పురి శ్యామ్ లాల్, చిర్ర సత్యం, ఎరువ సత్యరామ్, కూనారాపు సతీష్, కోరే ఐలయ్య, దయ్యాల చిన్న రమేష్, గొట్టే సంపత్, కాంపెల్లి రాజ శేఖర్, దేవ నాగరాజు, ఉమ్మల్ల అశోక్, సుద్దాల కృష్ణ మూర్తి, కుక్క సతీష్ లు నియమితులైనారు.

## ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పల్లె పల్లెకు టీఎస్ లా న్యూస్

**న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.**

**సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా బార్ అసోసియే షన్ అధ్యక్షులు ఏ విష్ణువర్ధన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా న్యాయవాది కోవూరి సత్యనా రా యణ గౌడ్ మరియు మెదక్ జిల్లా టీఎస్ లా న్యూస్ జిల్లా సిబ్బంది కలిసారు.

# కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చాడో అంటూ దీక్షకు దిగిన రోజే దీక్షా దివాస్

### కేసీఆర్ ఆమరణ దీక్షతో ఢిల్లీని వణికించిన రోజు.
### చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించాడు కేసీఆర్
### మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** తల్లి తెలంగాణకు వీరతిలకం దిద్ది.తెలంగాణ నలుదిశలను ఏకం చేసి ప్రత్యేక రాష్ట్రం వచ్చుడో కేసీఆర్ సచ్చుడో.అని రణగర్జన చేసిన రోజే దీక్ష దివస్ అని మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరు కంటి చందర్ అన్నారు. దీక్ష దివాస్ సందర్భంగా కోరుకంటి చందర్ శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ పోరాట స్ఫూర్తి మరువలేనిదిఅన్ని వర్గాలను ఒక్కత్తాటిపైకి తెచ్చి సకల జనుల సమ్మెతో డిల్లీ మెడలు వంచితెలంగాణ సాధించారన్నారు.తెలంగాణ ఉద్యమకారులను ఎప్పటికీ మరువలేం చరిత్రలో మరచిపోలేని ఈరోజు నంబర్ 29అని, తెలంగాణ కోసం కేసీఆర్ దీక్షకు దిగిన రోజు చరిత్రలో మర్చిపోలేన్నారు. ప్రతి తెలంగాణబిడ్డ గుర్తుంచుకోవాల్సిన రోజు దీక్షా దివాస్ అని కేసీఆర్ అలుపెరుగని పోరాటంతోనే తెలంగాణ సిద్ధించిందని,త్యాగాల పునాదుల మీద తెలంగాణ వచ్చిందని, తెలంగాణ ఉద్యమంలో అనేక రాస్తారోకోలు, ధర్నాలు, పోరాటాలు చేసి తెలంగాణ తెచ్చుకున్నామని ఇప్పుడున్న కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో కుమ్మరి శ్రీనివాస్ కల్వచర్ల కృష్ణ వేణీ గాధం విజయ జనగామ కవిత సరోజినీ బాదె అంజలి చెలకలపల్లి శ్రీనివాస్ మేతుకు దేవరాజ్ బోడ్డుపల్లి శ్రీనివాస్ బుర్రి వెంకటేష్ దొమ్మేటి వాసు జక్కులతిరుపతి నారాయణదాసు మారుతి, నీరటీ శ్రీనివాస్, కోడి రామకృష్ణ కిరణ్ జీ చింటూ,యాసర్ల తిమ్మెతి ఓదేలు ఆవునూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా దివస్ చరిత్రలో సువర్ణ అధ్యాయం నిరంజన్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:**దీక్షా దివస్ సందర్భంగా జరిగిన సమావేశంలో నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, 2009లో కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష తెలంగాణ చరిత్రలో మరిచిపోలేని ఘట్టమని అన్నారు. ఆ దీక్ష తెలంగాణ సమాజాన్ని ఒక్కటిగా నిలబెట్టి ఉద్యమాన్ని ఉధృతం చేసిందని పేర్కొన్నారు.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ అహింసా మార్గంలో ఉద్యమాన్ని నడిపిన నాయకుడని, ప్రపంచ ఉద్యమ చరిత్రలో దీక్షా దివస్ ఒక సువర్ణ అధ్యాయంగా మిగిలిందని తెలిపారు. 16 ఏళ్ల క్రితం ప్రారంభమైన దీక్షే చివరకు తెలంగాణ రాష్ట్ర సాధనకు దారి తీసిందన్నారు.1952 ఎన్నికలు, 1956లో ఆంధ్ర తెలంగాణ కలయిక, ముల్కీ నిబంధనల ఉల్లంఘన, 1969 విద్యార్థి ఉద్యమం, ఉమ్మడి పాలనలో జరిగిన అన్యాయాలు, పాలమూరు ప్రాంతం ఎదుర్కొన్న నష్టాల నేపథ్యం వివరించారు. తెలంగాణ సమస్యను కేంద్రం బలవంతంగా నిర్లక్ష్యం చేయడంతోనే ఉద్యమాలు ఉధృతమైనట్లు పేర్కొన్నారు. 1996లో విద్యుత్ చార్జీల పెంపును వ్యతిరేకిస్తూ రైతులపై జరిగిన కాల్పులను ఖండిస్తూ కేసీఆర్ పదవి త్యజించడం, 2000లో తెలంగాణ ఉద్యమాన్ని పునఃప్రారంభించడం, జయశంకర్ సిద్ధాంతాలతో ఆవిర్భావం జరిగిన విషయాలు వివరించారు.2009లో ఉద్యోగ గర్జన, అనంతరం కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష ఉద్యమానికి మలుపుతిప్పిందని తెలిపారు. కేసీఆర్ దీక్షతో 36 రాజకీయ పార్టీల మద్దతు లభించిందని,




అయినప్పటికీ కాంగ్రెస్ వాయిదాలు వేస్తూ మోసం చేసిందని ఆరోపించారు.2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రణాళికాబద్ధమైన పాలన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిందని అన్నారు. ప్రస్తుత పాలనలో ఇచ్చిన హామీలేవీ అమలు కాలేదని, బోనస్ బకాయిలు, ప్రాజెక్టుల నిలిపివేత, రైతుల సమస్యలు పెరిగిన విషయాలను ఎత్తిచూపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ప్రభుత్వమే నిలిపివేసిందని, దాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ చేసిన మార్పులు నమ్మకద్రోహమని అన్నారు.ప్రజలు కాంగ్రెస్ మోసాన్ని గ్రహించినందున రాబోయే ఎన్నికల్లో బలమైన ప్రజాభిప్రాయం వ్యక్తం చేస్తారని వ్యాఖ్యానించారు.

# విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు పెంచుకోవాలి

**మాజానికి మేలు చేసే సైన్స్ ప్రాజెక్టులను రూపొందించాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ :** ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025- 26 విద్యార్థులు ప్రకృతితో మమేక మవుతూ సమాజానికి మేలు చేసే ఆవిష్కరణలు, ప్రాజెక్టులు రూపొందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక కొత్తపల్లి లోని అల్ఫో ర్స్ ఈ టెక్నో పాఠశాలలో 2025-26 సంవత్సర జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శిన, ఇన్స్పైర్ అవార్డ్స్ మనాక్ ప్రారం భోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గత 10 ఏళు ్లగా క్రమం తప్పకుండా మన జిల్లా నుండి సైన్స్ ఎగ్జిబిట్ లు రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడం, అక్కడి నుండి జాతీయస్థాయికి ఎంపిక కావడం మనందరికీ గర్వకారణం అని అన్నారు. ఏ జిల్లాలో లేని విధంగా కరీంనగర్ లో సైన్స్ మ్యూజియం ఉందని, ప్రభుత్వ, ప్రైవేట్ పిల్లలు ఎవరైనా మ్యూజియం సందర్శించవచ్చని పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా విద్యార్థులు బాలశాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని కాబట్టి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని తెలియజేశారు. మన దేశం కోసం, మన ప్రజల కోసం ఏం మంచి చేయగలుగుతామో ఆ దిశగా ఆలోచించడమే ఆత్మనిర్భర్ భారత్, వికసిత భారత్ లక్ష్యమన్నారు. విద్యార్థులే దేశ భవిష్యత్తు కావున ఇప్పటి విద్యార్థుల ఆలోచనలు, ఆవిష్కరణలు, విలువలే భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని స్పష్టం చేశారు. వ్యవసాయాభివృద్ధి, ప్లాస్టిక్ నివారణ, పునరుత్పాదక శక్తి, శాస్త్ర సాంకేతికత, నీటి సంరక్షణ, ఆరోగ్యం - పరిశుభ్రత, గణిత నమూనాలు మొదలైన అంశాలలో ఈ విజ్ఞాన మేళ నిర్వహిస్తున్నామన్నారు. మన వనరులను కాపాడుకోవడం, నీరు, ఆహారం, విద్యుత్ శక్తి మొదలైన వాటిని వృధా చేయకపోవడం మన నిత్యజీవితంలో భాగం కావాలన్నారు.విద్యార్థుల విజ్ఞాన శాస్త్ర ఆలోచనలు ప్రపంచ స్థాయిలోనే ఉండాలని ఏమీ లేదని, మన చుట్టూ ఉన్న స్థానిక సమస్యల గురించి ఆలోచించడం, వాటిని గుర్తించడం, వాటి పరిష్కారం దిశగా ఆవిష్కరణలు చేయడం విద్యార్థుల ప్రధాన లక్ష్యంగా ఉండాలన్నారు. సమస్య పెద్దది కాకముందే గుర్తించి, దాన్ని తొలి దశలోనే పరిష్కరించడం వల్ల దానివల్ల ఏర్పడే దుష్పరిణామాలని తొలగించుకోగలుగుతామని స్పష్టం చేశారు. ప్రకృతిని తల్లిలాగా చూసుకుంటే, ప్రకృతి కూడా మంచి ఫలితాలను



ఇస్తుందన్నారు. ప్రకృతితో మానవ జీవితం అనుసంధా నించబడినప్పుడే నూతన ఆవిష్కరణలకు శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధికి సార్ధకత ఉంటుందని ప్రకృతికి అనుగుణంగా జీవన విధానం ఏర్పరచుకొని భవిష్యత్ తరాలకు నూతన ఆవిష్కరణలను అందించాలని సూచించారు.జిల్లా విద్యాశా ఖాధికారి శ్రీరామ్ మొండయ్య మాట్లాడుతూ. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలన్నింటి నుంచి ఈ ప్రదర్శనలో భాగస్వా మ్యం ఉండడం సంతోషదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతి అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాలని, ఆలోచనల్,లో ప్రవర్తనలో వైజ్ఞానికత ఉండాలన్నారు. ఉపాధ్యాయులు కూడా పాఠశాలల్లోని విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలలను వినియోగిస్తూ విద్యార్థుల్లో శాస్త్రపరమైన ఆలోచనలు పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ. భారత ప్రభుత్వం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి, వారిని బాల శాస్త్రవేత్తలుగా రూపొందించడానికి ఇన్స్పైర్ పురస్కారాల పేరుతో అధిక నిధులు వెచ్చిస్తున్నదని, దానిని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమాజం మొత్తం ఇంజనీరింగ్ వైపు, వైద్యరంగం వైపు మాత్రమే కాకుండా విజ్ఞాన శాస్త్రం వైపు కూడా దృష్టి సారించాలని, తద్వారా శాస్త్రవేత్తలుగా ఎదిగి భారతదేశ శాస్త్ర సాంకేతికతను మరింత ఉన్నత దిశకు తీసుకువెళ్లే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు.జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయిలో బాల వైజ్ఞానిక ప్రదర్శన కొరకు మొత్తం 807 సైన్స్ ఎగ్జిబిట్ లు, 126 ఇన్స్పైర్ మనక్ ఎగ్జిబిట్లు వచ్చాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో ఏడు అంశాల్ని ప్రదర్శనకు పెట్టామని, ప్రతి అంశం నుంచి ఉత్తమంగా వచ్చిన ఒక ప్రదర్శనను రాష్ట్ర స్థాయికి పంపిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఎస్.భగవంతయ్య, సెక్టోరియల్ అధికారులు కర్ర అశోక్ రెడ్డి, ఆంజనేయులు, మిల్కూరి శ్రీనివాస్, కృపారాణి, కొత్తపల్లి మండల విద్యాశాఖాధికారి ఆనందం, అన్ని మండలాల మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ

**సాధారణ ప్రసవాలకే మొగ్గు చూపాలి...**

**జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి.**

**పలు స్కానింగ్ సెంటర్ల పరిశీలన..**





**కోరుట్ల :** ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తామని అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి అన్నారు.శనివారం కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆయనగర్భిణీ మహిళలకు సేవలు ఏవిధంగా అందుతున్నాయని,వారికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తమను సంప్రదించాలని వారికి సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిలోని సేవలు గురించి గర్భిణీ స్త్రీలను అడిగి వారి సమస్యలపై ఆరా తీశారు.తల్లి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆశవర్కర్,ఏఎన్ఎం ,సూపర్ వైసర్ ల పనితీరు గురించి తెలుసుకున్నారు. మహిళలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు కుడా నిర్వహిస్తామని తెలిపారు. గర్భిణీ స్త్రీలను,ప్రసవాలు జరిగిన వారిని కలిసి వసతుల గురించి ఆరాతీశారు.సమీక్ష సమావేశం నిర్వహించి అనంతరం అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం జిల్లా ఉప వైద్యాధికారిపట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్ల తనిఖీ నిర్వహించి నామ్స్ ప్రకారం అన్ని నిబంధనలు పాటించాలని,లింగ నిర్ధారణ పరీక్షల సమయంలో గోప్యత పాటించాలని,అలాంటి గోప్యత పాటించకుంటే చట్టరీత్య కేసులు నమోదు చెస్తామని,వారు శిక్షార్హులేనని ఉప వైద్యాదికారి జైపాల్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరెండేంట్ సునీత రాణి, వైద్యురాలు చైతన్య సుధ, విజయలక్ష్మి, ఆర్ఎంవో వినోద్ కుమార్, రమేష్,హెల్త్ ఎడ్యుకేటర్ భూమేష్,శంకర్ సూపర్వైసర్ ధనుంజయ్, నాగభూషన్ ,ఫార్మాసిస్ట్ ఉదయ్ ప్రసాద్,రబ్బానీ రియాజ్, ఏఎన్ఎం లు,ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## వెల్దండ మండలంలో బండోని పల్లి కేస్లీ తండా సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలంలోని బండోన్ పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు గ్రామపంచాయతీ తొలి విడత నామినేషన్ల చివరి రోజు వరకు సర్పంచ్ వార్డు సభ్యుల పదవులకు అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఒక్కరొకరు నామినేషన్లు దాకాలు చేయడం జరిగింది. దీంతో ఎన్నికలు ఏకగ్రీవమైనట్టు భావిస్తున్నారు బండోన్ పల్లి సర్పంచ్ జనరల్ మహిళకు కేటాయించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకుడు నిర్మల శేఖర్ రెడ్డి భార్య సంగీత, వార్డు సభ్యులు కిషన్, శారద, రాములు, వెంకటరెడ్డి, నాగమ్మ, అల్వాల్ యాదవ్, విజయలక్ష్మి, రాణి, ఒకరకరు నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది. అదేవిధంగా కేస్లీ తండాలో రెండోసారి సర్పంచ్ వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఇక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి మెగావత్ శ్రీనివాసులు నాయక్, వార్డులకు అమర్ సింగ్, లక్ష్మీ ,బిచ్చుని, భీమ్లా, శాంతి, సంతోష్ కుమార్, శ్వేతలు సైతం ఒకరు నామినేషన్లు చేయడం జరిగింది.

## చెరుకూరు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ దాఖలు




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం చెరుకూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి శ్రీను, బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జంగయ్య తమ మద్దతు దారులతో కలిసి గ్రామంలో డప్పులు డీజే పాటలతో బారీగా ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు అందజేశారు

## డిసిసి నూతన అధ్యక్షుడు బొజ్జు పటేల్‌ను కలిసిన అంబేద్కర్ యువజన సంఘం

**పాకుపట్ల గ్రామ దళితుల బహిష్కరణ అంశంపై ఫిర్యాదు**

**వెంటనే స్పందించిన ఎమ్మెల్యే**




**అగ్ని ధార న్యూస్, (ఉట్నూరు)** నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన డిసిసి అధ్యక్షుడిగా ఎన్నికైన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నాయకులు శుక్రవారం ఉట్నూరులోని క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కీలక ప్రజా సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పాకుపట్ల గ్రామానికి చెందిన దళిత కుటుంబయిమాజీ ఎంపీటీసీ బోర పుష్ప భర్త బోర శ్రీనివాస్, బోర గంగాధర్, బోర శ్రీధర్ఇటీవల గ్రామస్థులచే బహిష్కరణకు గురైన విషయం నాయకులు వివరించారు.గ్రామంలో ఎవ్వరూ మాట్లాడొద్దని, పొలం పనులకు ఎవ్వరూ వెళ్లొద్దని, హార్వెస్టర్లు మోటార్లు ట్రాక్టర్లు అద్దెకు ఇవ్వొద్దని, గ్రామ ఆటోలలో ఎక్కనివ్వొద్దని, ఎవరైనా సహకరిస్తే ?20,000 జరిమానా విధిస్తామని స్థానిక విడీసీ సభ్యులు హెచ్చరికలు జారీ చేసినట్లు వారు తెలిపారు.ఫిర్యాదును గమనించిన డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెంటనే స్పందించి సోన్ పోలీస్ స్టేషన్ సీఐతో ఫోన్‌లో మాట్లాడి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరగేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అదేవిధంగా, సమస్యను వారం రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంటోళ్ల వెంకటస్వామి, జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్, బాధితులు బోర శ్రీనివాస్, బోర శ్రీధర్, బోర గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో రాజ్యాంగ వారోత్సవాలు.

**జగిత్యాల :** తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద వారోత్సవాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. శనివారం ఈ వారోత్సవాల్లో భాగంగా వివిధ సంఘాల కు జిల్లా సీనియర్ సిటిజెన్స్ కౌన్సిలింగ్ కేంద్రం సమావేశ మందిరంలో జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ వివిధ సంఘాల ప్రతినిధులకు రాజ్యాంగం పుస్తకాలు అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్య ము వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఇంటి మీద జాతీయ జెండాను ఎగురవేసినట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఇంటికి రాజ్యాంగం పుస్తకాన్ని కానుక గా ఇవ్వాలన్నారు. కుటుంబం ను యూనిట్ గా తీసుకొని తల్లి దండ్రులు తమ పిల్లలకు రాజ్యాంగం మీద అవగాహన కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించి విద్యార్థి దశ లోనే ప్రజాస్వామ్యం రాజ్యాంగం పైన అవగాహన చైతన్య ము కలిగించాలన్నారు. ప్రభుత్వం కేజీ నుంచి పీజీ వరకు రాజ్యాంగం ను పాఠ్యంశముగా ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాతం, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, రిటైర్డ్ జిల్లా అటవీ శాఖ అధికారి పూసాల అశోక్ రావు, మైనారిటీ నేతలు ఎం. డి. యాకూబ్, పుత్రయ్య, మహిళా జేఏ సీ జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగనీ జలజ, సింగం పద్మ, బక్కశెట్టి లక్ష్మి, సీనియర్ సిటిజన్స్ కమిటీ జిల్లా మెంబర్ పబ్బా శివానందం,విద్యార్థి జేఏ సి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ధోనూరి భూమాచారి, యువజన జేఏ సీ జిల్లా నేతలు కూసరి అనిల్ కుమార్,పంబాల రామ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




# బన్నీ గడప ముందు బడా డైరెక్టర్లు



పుష్ప, పుష్ప 2 చిత్రాలలో అల్లు అర్జున్ పాన్ ఇండియా స్టార్ అయ్యాడు. అంతకు ముందు వరకు సౌత్ ఇండస్ట్రీకే పరిచయం ఉన్న బన్నీ..పుష్ప చిత్రంతో నార్త్ ఆడియన్స్‌కి బాగా దగ్గరయ్యాడు. ఇప్పుడు అల్లు అర్జున్ సినిమా అంటే.. బాలీవుడ్ సైతం ఆసక్తికరంగా ఎదురు చూస్తుంది. బన్నీ కూడా పాన్ ఇండియా ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకోనే కథలను ఎంచుకుంటున్నాడు. తన తదుపరి చిత్రాన్ని అట్లీతో ప్రకటించాడు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. వచ్చే ఏడాదిలో రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. ఈ చిత్రం తర్వాత బన్నీ ఏ దర్శకుడితో సినిమా చేస్తాడనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం బన్నీతో సినిమా చేసేందుకు పలువురు బడా డైరెక్టర్లు లైన్‌లో ఉన్నారు.

అందులో ముందు వరుసలో ఉన్నది త్రివిక్రమ్ శ్రీనివాస్. పుష్ప 2 చిత్రం తర్వాత బన్నీ.. త్రివిక్రమ్‌తోనే సినిమా చేయాల్సి ఉంది. నిర్మాత నాగవంశీ ఈ విషయాన్ని అధికారికంగా కూడా ప్రకటించారు. అయితే అల్లు అర్జున్ సడెన్‌గా అట్లీ వైపు మొగ్గు చూపాడు. ఆ తర్వాత త్రివిక్రమ్ అదే కథతో ఎన్టీఆర్‌తో సినిమా చేస్తాడనే పుకార్లు వచ్చాయి కానీ..దీనిపై ఇప్పటికీ క్లారిటీ రాలేదు. త్రివిక్రమ్ ఆ కథను బన్నీతో చేసేందుకే ఆసక్తి చూపిస్తున్నాడట. మరోవైపు యానిమల్ తర్వాత సందీప్ రెడ్డి ప్రభాస్‌తో సినిమా ప్రకటించాడు. అదే సమయంలో అల్లు అర్జున్‌తోనూ ఓ సినిమా ఉంటుందని చెప్పాడు. ప్రస్తుతం అట్లీ సినిమాతో బన్నీ.. ప్రభాస్ స్పిరిట్ చిత్రంలో సందీప్ బిజీగా ఉన్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చే మూవీకి కాస్త టైం పట్టే అవకాశం ఉంది. అయితే త్రివిక్రమ్, సందీప్‌తో పాటు తాజాగా మరో దర్శకుడి పేరు కూడా బన్నీ ఖాతాలో చేరింది. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కూడా అల్లు అర్జున్‌తో సినిమా తీసేందుకు ఆసక్తి చూపిస్తున్నారట. ఇప్పటికే లోకేష్ కనగరాజన్ బన్నీకి కథ వినిపించాడట. వీరిద్దరి కాంబినేషన్ దాదాపు సెట్ అయినట్లేనని ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తుంది. వీరితో పాటు ప్రశాంత్ నీల్, సంజయ్ లీలీ భన్సాలీ కూడా బన్నీ కోసం కథలను సిద్ధం చేసుకున్నారట. మరి వీరిలో బన్నీ ఎవరికి చాన్స్ ఇస్తారనేది కొద్ది రోజుల్లో క్లారిటీ వస్తుంది. ప్రస్తుతం బన్నీ తన ఫోకస్ అంతా అట్లీ సినిమాపైనే పెడుతున్నాడు. రూ.700 కోట్ల బడ్జెట్‌తో సన్ పిక్చర్స్ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోంది. ఇందులో అల్లు అర్జున్ పాత్ర మూడు కోణాల్లో సాగుతుందని సమాచారం. మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ వినియోగంతోపాటు... విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్దపీట వేస్తూ ఈ సినిమాని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు.

# దిగజారిపోయేలా కనిపిస్తానంటే ఒప్పుకోను

ఊహలు గుసగుసలాడే, సుప్రీం, జై లవకుశ, తొలి ప్రేమ, టచ్ చేసి చూడు.. ఇలా తెలుగులో బోలెడన్ని సినిమాలు చేసింది హీరోయిన్ రాశీఖన్నా.. కానీ, ఈమధ్య తెలుగులో కంటే పరభాషా చిత్రాలతోనే ఎక్కువ బిజీగా ఉంటోంది. ప్రస్తుతం ఈ బ్యూటీ తెలుగులో ఉస్తాద్ భగత్ సింగ్ అనే ఏకైక మూవీ చేస్తోంది. హిందీలో 120 బహదూర్ మూవీతో ఇటీవలే ప్రేక్షకుల్ని పలకరించింది.

అలాంటివాటికి నో

ఈ క్రమంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న బ్యూటీ.. ఒక మెట్టు దిగి చీప్ పాత్రలు చేసే ప్రసక్తే లేదని తెగేసి చెబుతోంది. రాశీ ఖన్నా మాట్లాడుతూ.. దక్షిణాదిన నేను ఎన్నో కమర్షియల్ సినిమాలు చేశాను. ఓ అడుగు ముందుకేసి హిందీలో బలమైన పాత్రల్నే చేయాలనుకున్నాను. కమర్షియల్ సినిమాలు చేయడం ఇష్టమే.. కానీ, దానికి కూడా లిమిట్ ఉంటుంది. ఒక్కో యాక్టర్‌కు ఒక్కో రకంగా పరిమితులు ఉంటాయి. నావరకు వస్తే నన్ను చీప్‌గా చూపించే పాత్రలు చేసేందుకు నేను ఒప్పుకోను. ఆ పాత్ర నేను పెట్టుకున్న నిబంధనలను దాటడంతోపాటు, అందులో నేను మరింత దిగజారిపోయినట్లు కనిపిస్తానంటే మాత్రం వెంటనే నో చెప్పేస్తా.. అని రాశీ చెప్పుకొచ్చింది. ఈ బ్యూటీ తెలుగులో చివరగా 'తెలుసు కదా' సినిమాలో మెప్పించింది.

# టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన భాగ్యశ్రీ బొర్సే .. సినిమాల కంటే పెళ్లి రూమర్లే ఎక్కువ!



టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ భాగ్యశ్రీ బొర్సే ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశం అవుతోంది. ఇప్పటివరకు నాలుగు సినిమాలు చేసిన ఆమెకీ అన్ని ఫ్లాప్స్ వచ్చినప్పటికీ క్రేజ్ మాత్రం ఆకాశాన్నంటుతోంది. అందం, స్టైల్, యాక్టింగ్‌తో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న భాగ్యశ్రీ తాజాగా తన కెరీర్‌లో తొలి విజయాన్ని అందుకుని మళ్లీ స్పాట్‌లైట్‌లోకి వచ్చారు. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన భాగ్యశ్రీ మొదట బాలీవుడ్‌లో అడుగుపెట్టారు.తెలుగు ప్రేక్షకులకు ఆమెను పరిచయం చేసిన చిత్రం మిస్టర్ బచ్చన్. తొలి మూవీనే ఫ్లాప్ అయినా, ఆమె లుక్స్‌కు మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. తర్వాత వచ్చిన కింగ్‌డమ్ కూడా నిరాశపరిచింది. తర్వాత దుల్కర్ సల్మాన్ హీరోగా వచ్చిన కాంతలో నటించిన ఆమె, లుక్స్‌కు మంచి ప్రశంసలు అందుకున్నా ఆ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద నిలదొక్కుకోలేదు. అయితే మొదటి నుండి బాగానే కష్టపడిన సక్సెస్ రాలేదు. ఎట్టకేలకి ఇప్పుడు భాగ్యశ్రీకి మొదటి సక్సెస్ దక్కింది. రామ్ పోతినేని హీరోగా వచ్చిన ఆంధ్రా కింగ్లో ఆమె మహాలక్ష్మి పాత్రలో నటించి ప్రేక్షకులను మెప్పించింది. రెట్రో లుక్‌లో అచ్చం తెలుగమ్మాయిలా కనిపించిన భాగ్యశ్రీపై ప్రశంసలు వెల్లువెత్తాయి. కాగా, రామ్‌తో ఆమె కెమిస్ట్రీ కూడా సినిమాకి పాజిటివ్‌గా మారింది. ఇదిలా ఉండగా, సోషల్ మీడియాలో భాగ్యశ్రీ పెళ్లి గురించి అకస్మాత్తుగా చర్చ మొదలైంది. రామ్‌తో ఆమె రిలేషన్‌లో ఉన్నారన్న రూమర్స్ కొంతకాలంగా నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.ఈ క్రమంలో ఆంధ్రా కింగ్ ప్రమోషన్స్‌లో రామ్, భాగ్యశ్రీ స్పందించారు. మేము కేవలం మంచి స్నేహితులు మాత్రమే అని స్పష్టంగా చెప్పినా రూమర్లు మాత్రం ఆగలేదు. అయితే కొందరు నెటిజన్స్ "ఇప్పుడే పెళ్లి ఎందుకు?" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పుడే కెరీర్ సెట్ అవుతున్న సమయంలో పెళ్లి చేస్తే ఇబ్బందులు రావచ్చు అని అంటున్నారు. అనవసర చర్చలు ఆపండి అని సోషల్ మీడియాలో కామెంట్స్ పెడుతున్నారు. మొత్తం మీద అనేక రూమర్స్ నడుమ భాగ్యశ్రీ బొర్సే ప్రస్తుతం కెరీర్‌పై ఫోకస్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆమె పెళ్లి గురించి వస్తున్న చర్చలు, రూమర్లు వాస్తవానికి దూరంగా ఉన్నాయని సినీ వర్గాలు పేర్కొంటున్నాయి.

# ఆరు నెలలు ప్రభాస్‌ను దాచేస్తున్న సందీప్ వంగా? 'స్పిరిట్' లుక్ కోసమేనా!



ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రానున్న మోస్ట్-అవైటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రం 'స్పిరిట్' గురించి ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఇటీవల మొదలవ్వగా, దర్శకుడు సందీప్ వంగా ప్రభాస్ లుక్ విషయంలో అత్యంత గోప్యత పాటిస్తున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం 'స్పిరిట్' సినిమాలోని ప్రభాస్ పాత్ర లుక్‌ను అభిమానులకు సర్‌ప్రైజ్‌గా ఉంచాలని సందీప్ వంగా గట్టిగా నిర్ణయించుకున్నారు. అందుకే, ఈ లుక్ లీక్ అవ్వకుండా ఉండేందుకు, రాబోయే ఆరు నెలల పాటు ప్రభాస్‌ని పబ్లిక్ ఈవెంట్స్‌కు దూరంగా ఉండాలని ఆయన కోరినట్లు సమాచారం. పబ్లిక్ ఈవెంట్లు, ఎయిర్‌పోర్ట్‌లలో ప్రభాస్ కనిపిస్తే, ఆయన లుక్‌ను అభిమానులు లేదా మీడియా ఫొటోలు తీసే అవకాశం ఉంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, కొన్ని నెలల పాటు ఎలాంటి ప్రచార కార్యకలాపాలు లేదా బహిరంగ కార్యక్రమాలకు హాజరు కాకూడదని ప్రభాస్, సందీప్ వంగా నిర్ణయించుకున్నట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నిర్ణయం ప్రభాస్ అభిమానులను కొంత నిరాశపరిచినా సందీప్ వంగా ప్రభాస్‌ను ఏ విధంగా ప్రెజెంట్ చేయబోతున్నారో చూడాలనే ఉత్సాహం మాత్రం వారిలో ఎక్కువగా ఉంది. 'స్పిరిట్' చిత్రంలో త్రిప్తి దిమ్రీ కథానాయికగా నటిస్తుండగా, వివేక్ ఒబెరాయ్, ప్రకాశ్ రాజ్, కాంచన ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఈ భారీ బడ్జెట్ చిత్రం 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.

# ప్రభాస్ 'స్పిరిట్'లో కాజోల్ దేవగణ్?



పాన్-ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా 'స్పిరిట్'. ఈ చిత్రం మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా ఇటీవల పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుపుకుటుం డగా.. ఈ ప్రాజెక్ట్ గురించి ఇండస్ట్రీలో ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం జోరుగా వినిపిస్తోంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోయిన్ కాజోల్ దేవగణ్ కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తుంది. 'స్పిరిట్' చిత్రంలో మొదట హీరోయిన్ పాత్ర కోసం బాలీవుడ్ నటి కరీనా కపూర్ పేరు వినిపించినప్పటికీ, ఆమె ఆ రూమర్‌లను ఖండించారు. ఇప్పటికే ఈ చిత్రంలో హీరోయిన్‌గా త్రిప్తి దిమ్రీ ఎంపికయ్యారు. తాజాగా అందిన సమాచారం ప్రకారం, 'స్పిరిట్'లో ఒక శక్తివంతమైన పాత్ర కోసం దర్శకుడు సందీప్ రెడ్డి వంగా బాలీవుడ్ నటి కాజోల్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. కాజోల్‌కి కూడా స్క్రిప్ట్ బాగా నచ్చిందని ఆమె ఈ ప్రాజెక్ట్‌లో భాగమవడానికి పాజిటివ్‌గా స్పందించినట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ వార్త నిజమైతే, 'స్పిరిట్' కాజోల్‌కు మొదటి తెలుగు సినిమా కానుంది. ఆమె ఇంతకుముందు కొన్ని తమిళ చిత్రాలలో నటించినప్పటికీ, తెలుగులో ఇప్పటివరకు నటించలేదు. కాజోల్ లాంటి నటి 'స్పిరిట్' టీంలో చేరితే, ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు మరింత బలం, క్రేజ్ వస్తుందని సినీ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ప్రస్తుతం ఈ వార్తపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com